


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 21-07-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 271 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సీఎం జగన్‌కు డిప్లమాటిక్ పాస్‌పోర్టు



విజయవాడ: ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి విదేశాంగ కార్యాలయం డిప్లమాటిక్ పాస్ పోర్టును జారీ చేసింది. ముఖ్యమంత్రి హోదాలో ఆయనకు ఈ పాస్ పోర్టును జారీ చేశారు. ఇప్పటి వరకూ సాధారణ పాస్ పోర్టు కలిగిన ఆయనకు తదుపరి విదేశీ ప్రయాణాల సమయంలో ప్రోటోకాల్‌ను వర్తింప చేసేందుకు వీలుగా ఈ డిప్లమాటిక్ పాస్‌పోర్టును జారీ చేశారు. దీనిని తీసుకునేందుకు ఆయన సతీసమేతంగా విజయవాడలోని పాస్-పోర్టు కార్యాలయానికి వెళ్లారు. చేతి వేలిముద్రలు, ఇతర వివరాలను అక్కడి అధికారులకు ఇచ్చారు. మరోవైపు వచ్చే నెల 15 తర్వాత ఆయన తన కుటుంబ సభ్యులతో కలసి అమెరికా వెళ్లనున్నారు. అక్కడ వైకాపా ఎన్ఆర్ఐ విభాగం నిర్వహించే సదస్సుకు ముఖ్యమంత్రి జగన్ హాజరుకానున్నారు.

## ఏపీలో 4వేల మందికో వార్డు సచివాలయం!

### పోస్టుల భర్తీకి 22న నోటిఫికేషన్

అమరావతి: గ్రామ సచివాలయాల తరహాలోనే పట్టణ ప్రాంతాల్లోనూ వార్డు సచివాలయాల ఏర్పాటుకు విధివిధానాలను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పురపాలికలు, నగరపాలికల్లో 3,775 వార్డు సచివాలయాల ఏర్పాటుకు పురపాలక శాఖ ఆదేశాలు ఇచ్చింది. ప్రతి నాలుగు వేల మంది జనాభాకూ ఓ వార్డు సచివాలయాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒక్కో సచివాలయంలో 10 మంది ఉద్యోగులను నియమించేలా విధివిధానాల్ని రూపొందించారు. ప్రభుత్వ విధానమైన నవరత్నాలను సక్రమంగా అమలుపరచడంతో పాటు ప్రభుత్వ సేవలను పౌరులకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఈ వార్డు సచివాలయాలను ఏర్పాటు చేయనున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. వార్డు కార్యాలయం, అంగన్‌వాడీ భవనాలు, పాఠశాల లేదా ఇతర ప్రభుత్వ

తరువాయి 2లో..

### పోలీస్ సిబ్బంది పిర్యాదు దారునితో

## స్నేహబావంతో మెలగాలి

- శక్తి టీం లను సమన్వయ పరుస్తు మహిళల రక్షణకు పెద్ద పేట వేస్తాం
- కేసుల విషయంలో రాజీ పడే ప్రశక్తే లేదు
- అవినీతికి పాల్పడుతున్న సిబ్బందికి ఛార్జ్ మెమోలు జారిచేస్తాం.
- ల్యాండ్ గ్రాఫింగ్ కేసులుపై ప్రత్యేక నిఘా - రౌడీ సిటర్ల కదలికలపై దృష్టి సారిస్తాం
- ప్రతి స్కూల్ , కళాశాల విద్యార్థులకు చట్టాలపై పూర్తి స్థాయిలో అవగహన కల్పిస్తాం
- ఫ్రెండ్లి పోలీసింగ్ వ్యవస్థని మెరుగు పరుస్తాం

### వెస్ట్ సబ్ డివిజన్ ఎ .సి.పి జి. స్వరూపా



విశాఖపట్నం : పోలీస్ సిబ్బంది పిర్యాదు ధారునితో స్నేహబావంతో మెలిగి పోలీస్ వ్యవస్థపై ప్రజలకు రక్షణగా మనమున్నామనే నమ్మకం కల్గించే విదంగా పోలీసు సిబ్బంది విదులు నిర్వహించాలని వెస్ట్ సబ్ డివిజన్ ఎ .సి.పి గా బాద్యతలు స్వీకరించిన జి .స్వరూపా పెర్కొన్నారు. ఈమేరకు ఆర్ .అండ్. బి కూడలి వద్ద నున్న వెస్ట్ సబ్ డివిజన్ ఎ.సి.పి కార్యలయంలో శనివారం ఉదయం ఎ.సి.పి గా ఆమే బాద్యతలు స్వీకరించారు . 2012 బ్యాచ్ గ్రూప్ -1 డిఎస్పి గా ఎంపికైన ఆమే 2012 తెలంగాణ సి.ఐ .డి విబాగం లో డిఎస్పి గా విదులు నిర్వహించారు. అనంతరం 2014 రాష్ట్రం విడిపోయిన తర్వాత శ్రీకాకుళం జిల్లా పాలకొండ ప్రాంతంలో సి.ఐ .డి విబాగం లో డిఎస్పి గా పనిచేశారు. 2019 ఎన్నికలకు ముందు విశాఖ సి.ఐ .డి విబాగం అదికారిగా సేవలందించారు. ప్రస్తుతం

తరువాయి 2లో..

# షీలా దీక్షిత్ కన్నుమూత



### నేడు అంత్యక్రియలు

ఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ రోజు ఉదయం 10.25గంటల సమయంలో షీలాకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఫోర్టీస్ ఎస్కార్ట్ ఆస్పత్రిలో చేర్పించారు. డాక్టర్ అశోక్ సేతూ నేతృత్వంలోని వైద్యుల బృందం ఆమెకు వైద్య సేవలందించింది. ఈ క్రమంలోనే మరోసారి గుండెపోటు రావడంతో మధ్యాహ్నం 3.55 గంటల సమయంలో షీలా దీక్షిత్ తుదిశ్వాస విడిచినట్టు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆమె వయస్సు 81 సంవత్సరాలు. భారత రాజకీయాల్లో ప్రముఖ నాయకురాలిగా పేరుగాంచిన షీలా.. ఢిల్లీ ముఖ్యమంత్రిగా 15ఏళ్ల పాటు సేవలందించారు. తొలుత షీలా దీక్షిత్ పార్థివదేహాన్ని ఆస్పత్రి నుంచి ఆమె నివాసానికి తరలించనున్నారు. కార్యకర్తలు, నేతల సందర్శనార్థం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి తరలించనున్నట్టు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. షీలా 1938 మార్చి 31న పంజాబ్‌లోని కపుర్తలాలో జన్మించారు. ఢిల్లీ యూనివర్శిటీ నుంచి చరిత్రలో మాస్టర్స్ పూర్తిచేసిన ఆమె..

తరువాయి 2లో..

### సింధు గర్జన!

## ఇండోనేషియా ఫైనల్ చేరిన తెలుగు తేజం



వార్త 8లో..

## ఏపీ నూతన గవర్నర్‌ను కలిసిన విజయసాయి



భువనేశ్వర్: ఇటీవల ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా నియమితులైన బిశ్వభూషన్ హరిచందన్‌ను వైకాపా పార్లమెంటరీ పార్టీనేత విజయసాయిరెడ్డి కలిశారు. భువనేశ్వర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి జగన్, ఏపీ ప్రజల తరఫున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బిశ్వభూషన్‌ను శాలువాతో సత్కరించి వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేశారు.

## ఏపీ అగ్నిమాపకశాఖలో త్వరలో ఉద్యోగాల భర్తీ

### హోంమంత్రి సుచరిత వెల్లడి



కృష్ణా: విజయవాడ లెనిన్ సెంటర్ సమీపంలో నూతనంగా నిర్మించిన జిల్లా ఫైర్ స్టేషన్‌ను రాష్ట్ర హోంమంత్రి మేకతోటి సుచరిత శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నగరంలో కొత్తగా ఫైర్ స్టేషన్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో మొత్తం 184 ఫైర్ స్టేషన్‌లు ఉన్నాయని.. ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్స్ వినిపిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఒకప్పుడు తాటాకు ఇల్లు ఎక్కువగా ఉండటం వల్ల అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరిగేవని.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి పేదవాడికి గృహ నిర్మాణం చేపట్టడంతో ఈ సమస్య చాలా వరకు తగ్గిందని

తరువాయి 2లో..




## వెస్టిండీస్ టూర్‌కు ధోనీ దూరం

ముంబై: వెస్టిండీస్ పర్యటనకు వెళ్లే భారత క్రికెట్ జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఆదివారం ఎంపిక చేయనుంది. మాజీ కెప్టెన్, వికెట్ కీపర్ మహేంద్రసింగ్ ధోనీ ఎంపికపై కొద్దిరోజులుగా సందిగ్ధత నెలకొంది. ధోనీ భవితవ్యంపై సెలక్టర్లు ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారనేది ఉత్కంఠగా మారింది. ఐతే తాజాగా ధోనీ స్పష్టతనివ్వడంతో సెలక్టర్ల పని ఈజీ అయింది. కరీబియన్ టూర్‌లో పరిమిత ఓవర్ల క్రికెట్‌కు

తరువాయి 2లో..

### జబర్దస్త్ ఆర్టిస్ట్ వినోదినిపై

## దాడి.. గాయాలు



హైదరాబాద్ : జబర్దస్త్ టీవీషో ఆర్టిస్ట్ వినోద్‌పై నగరంలో శనివారం దాడి జరిగింది. కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో వినోద్‌పై ఒక వ్యక్తి దాడి చేసి.. తీవ్రంగా గాయపరిచాడు. కాచిగూడ పరిధిలోని కుత్బిగూడలో వినోద్ అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. అయితే, అతని ఇంటి ఓనర్.. వ్యక్తిగత కక్షలతో దాడి చేసినట్టు తెలుస్తోంది. దాడి ఘటనపై వినోద్ కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటి ఓనరే తనపై దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని.. దర్యాప్తు చేస్తున్నారు. జబర్దస్త్ టీవీ కార్యక్రమంలో అమ్మాయి వినోదినిగా స్కిట్లు వేసి.. అతను అలరిస్తున్న సంగతి తెలిసిందే.



# రక్తదానానికి ముందుకు రావాలి : జేసీ



శ్రీకాకుళం : రక్తదానం మహాదానము అని, రక్తదానికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ పి.రజనీకాంతారావు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం యాక్సిస్ బ్యాంకు సిబ్బంది శనివారం బ్యాంకు ఆవరణలో రక్తదాన శిబిరాన్ని రెడ్ క్రాస్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ పి. రజనీకాంతారావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జిల్లాలో రక్తపు యూనిట్స్ కొరత ఉందని అన్నారు. ఈ సమయంలో అధిక సంఖ్యలోయువత, ప్రజలు ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడడంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. యాక్సిస్ బ్యాంకు సిబ్బంది రక్తదానం చేయుటకు ముందుకు రావాడం ఆనందంగా వుందని అన్నారు. పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, స్టేట్ బ్యాంకు, ఆంధ్రా బ్యాంకు మరియు తదితర సంస్థలు రక్తదానాన్ని చేసి స్ఫూర్తి ప్రదంగా నిలిచాయని ఆయన అన్నారు. శ్రీకాకుళం తో పాటు జిల్లాలో ఇతర ప్రాంతాలలోను రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని , యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మూడు నెలలకి ఒక్కసారి రక్తదానం చేయ వచ్చునని తద్వారా ఆరోగ్యం బాగుం టుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెట్ సి.ఇ.ఒ. వి. వి .ఆర్.ఎస్. మూర్తి, యాక్సిస్ బ్యాంకు మేనేజర్ జె.మధుసూదన రావు, అసిస్టెంట్ మేనేజర్ యల్ .శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ ప్రతినిధి పి.చైతన్య కుమార్, డాక్టర్ చిట్టిబాబు, జగన్నాధ రావు, కె.సీధు తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రినాథుని దర్శించుకున్న అనంతరం అగ్నిబాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి



సింహాచలం: సింహగిరిపై వేంచేసియున్న శ్రీ సింహాద్రినాధున్ని టూరిజం శాఖా మంత్రి మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శనివారం నాడు దర్శించుకున్నారు. వీరికి అలయ సహాయ కార్యనిర్వాహణాధికారి పులి రాంబాబు పూల మాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత వీరు కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ సహాయ కార్యనిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్ధప్రసాదలు అందజేశారు.

దర్శనానంతరం మంత్రి కొండక్రింద ఇటీవల అగ్నిప్రమాదానికి ఇళ్ళు నష్టపోయిన బాధితులకు బియ్యం, నిత్యావసర సరులుకు, వస్త్రాలు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ బాధితులకు అర్బన్ హౌసింగ్ స్కీమ్ కింద ఇళ్ల మంజూరు చేసి తగున్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వీరివెంట రెవెన్యూ అధికారులు, వార్డు అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు ,కర్రి సత్తిబాబు, కార్యకర్తలు నడింపల్లి రామరాజు, రచ్చ ఆనందవర్మ, ఎర్ర వరం, గంట్ల కిరణ్, తదితరులు ఉన్నారు.



# వెంకటేశ్వరస్వామి ఆలయం ఈవోగా పిఏవీఎస్ బాను రాజా బాధ్యతలు



కంచరపాలెం : స్థానిక అప్పయ్యనగర్ ఆర్అండ్ బి జంక్షన్ శ్రీ భూసమేత విజయ వెంకటేశ్వరస్వామి ఆలయం ఈవోగా పిఏవీ ఎస్ బాను రాజా శనివారం బాధ్యతలు స్వీకరించారు విశాఖ నగరంలో పలు దేవాలయాల్లో ఆయన పలు సేవలందించిన ఇదివరకు దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానం నుండి బదిలీ అయి వచ్చారు .ఇటీవల గత విజయనగరం పైడితల్లమ్మ అమ్మ వారిదేవస్థానము, పోర్ట్ వెంకటేశ్వర స్వామి ఆలయం , జగన్నాధస్వామి ఆలయము, సత్యనారాయణస్వామి ఆలయములలో విధులు నిర్వహించి ఉన్నారు. ఇదివరకు ఇక్కడ ఉన్న శాస్త్రి ఎర్నిమాంబ టెంపుల్ కు బదిలీ అయి వెళ్లారు ..సామాన్య భక్తులకు స్వామి దర్శనం ఎటువంటి ఆటంకం లేకుండా అయ్యేటట్టు పలు చర్యలు చేపడతున్నామని తెలిపారు భక్తులకు ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి గాని సులభంగా తీసుకురావొచ్చన్నారు.

# ఔషధ నియంత్రణపై గీతం ఫార్మశీ సర్టిఫికేట్ కోర్సు

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ఆధ్వర్యంలో ఔషధ నియంత్రణ అంశాలపై 2019 విద్యాసంవత్సరం నుంచి సర్టిఫికేట్ కోర్సు నిర్వహిస్తున్నట్లు ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ఎస్.గణపతి తెలిపారు. మూడు నెలల కాల వ్యవధి గల ఈ కోర్సులో ఫార్మా పరిశ్రమలలో పనిచేస్తున్న వారు, బి.ఫార్మశీ, ఎం.ఫార్మశీ, ఎమ్మెస్సీ కోర్సులు పూర్తి చేసిన వారు ప్రవేశానికి అర్హులని తెలిపారు. ఔషధ నియంత్రణకు సంభందించిన అంతర్జాతీయ, జాతీయ నిభంధనలు, ఔషధాల తయారీలో పాటించాల్సిన చట్టాలు, వైద్య ఉపకరణాలు తదితర అంశాలతో ఈ కోర్సు రూపొందిం చామన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో తరగతలు ప్రారంభిస్తామని, ప్రతి రోజు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ఈ తరగతలు ఉంటాయన్నారు. అసక్తి గల వారు గీతం వెబ్ సైట్ నుంచి ధరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకుని అగష్టు 21వ తేదీలోగా అందజేయవలసి ఉంటుందని ప్రిన్సిపాల్ సూచించారు.

# సంపద తయారీ కేంద్రాలకు చెత్త సేకరణ బళ్లు

కోటవురట్ల : మండలంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు 20 చెత్త సేకరణ బళ్లు మంజూరయ్యాయని ఈవోపిఆర్డి కొండలరావు తెలిపారు. మండలంలో 24 పంచాయతీలు ఉండగా ఇప్పటికే పాములవాక, బోడపాలెం, రామచంద్రపురం, గొట్టివాడ, జల్లూరు, పందూరుల్లోని కేంద్రాలు పని చేస్తున్నాయన్నారు. మిగిలిన 12 పంచాయతీల్లో టి.జగ్గంపేట, రాజుపేట, బికెపల్లి, యండపల్లి, తంగేడు, అన్నవరం, పికెపల్లి, చౌడువాడ, నీలిగుంట, రామచంద్రపాలెం, కొడవటిపూడి, లింగాపురంలో నిర్మాణాలు పూర్తయినా ఉత్పత్తి ప్రారంభించలేదు.

ఈ నేపధ్యంలో ప్రభుత్వం నిర్మాణాలు పూర్తయిన కొన్ని కేంద్రాలకు తడి, పొడి చెత్త సేకరణకు బేసిన్లు, రిక్షాలు మంజూరు చేసింది. సుమారు రూ.4.50లక్షలతో 20 బళ్లు కొనుగోలు చేశారు. వీటిని నిర్మాణాలు పూర్తయిన వాటికి కేటాయిస్తామని ఈవోపిఆర్డి కొండలరావు తెలిపారు.

# 24 న సింహగిరి వైకుంఠవాసుల మెట్టపై వరదపాయాసం పోయుట



సింహాచలం: దేశంలో, రాష్ట్రంలో ఉన్న వర్షాలు కురవాలని వైకుంఠవాసుల మెట్టపై వరదపాయాసం పోసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సకాలంలో సమృద్ధిగా అంటే అతి అనావృష్టి కాకుండా వర్షాలు కురవాలని వరద పాయసంను పోసేందుకు స్థానాచార్యులు ఎస్టీపీ రాజగోపాల్ ఈనెల 24వ తేదీన ముహూర్తం ఖరారు చేశారు. ఇప్పటికే త్రిపురాంతక స్వామివారి ఆలయంలో వరుణయాగం ప్రారంభం అయ్యినట్లు అయన తెలిపారు. వరుణుడు రైతులను , ప్రజలను కనికరించాలని , రైతులకు పుష్కలంగా పంటలు పండాలని, ప్రజలకు దాహార్తి ని తీర్చాలని వేదమంత్రాలలో వైకుంఠ (వరదరాజస్వామి) నాదునికి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు అయన తెలిపారు.

# మంచినీటి సరఫరా పథకంపై అవగాహన సదస్సు ..



కంచరపాలెం : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఏడిబి బ్యాంకు నిధులతో సంయుక్తంగా ప్రారంభించిన 24ఇ 7 మంచినీటి సరఫరా పథకంపై గాంధీనగర్లో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని జీవీఎంసీ సిబ్బంది మరియు ఎన్ సీ సి కంపెనీ యాజమాన్యం మేనేజర్ ఎన్ సిసి కంపెనీ మేనేజర్ బొల్లం శ్రీనివాసరావు సంయుక్త ఆధ్వర్యములో నిర్వహించారు జోన్ 4 పరిధి స్థానిక జీవీఎంసీ 39 వార్డ్ గాంధీనగర్ సామాజిక భవనంలో జరిగిన కార్యక్రమములో పలురు మహిళలకు స్థానికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన పి ఎం ఎస్ ఈ అబ్రహమ్ సంతోష్, శాంత్ కుమార్ ఈ సందర్భముగా మాట్లాడారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు నిధులతో నగరంలో ఈ పథకం కింద జీవీఎంసీ ఎన్ సి సి సంస్థ నిర్మిస్తున్న పైపులైను పనులను వివరించారు ఈ ప్రాజెక్టు పూర్తయితే నగర ప్రజలకు 24 గంటలు పాటు మంచినీరు చేరువలో ఉంటుందన్నారు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో పాఠశాలల విద్యార్థులకు, పాదచారులకు ఉద్యోగులకు, ఎటువంటి అంతరాయమూ ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నట్లు చర్యలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు సామాజిక భద్రత అవగాహన బృందాన్ని ఎన్ సి సి లిమిటెడ్ వార్డులో ప్రతి ప్రాంతంలోనే ఏర్పాటు చేశామని పేర్కొన్నారు .సంస్థ చేసే పనుల సమయంలో ప్రజలు పూర్తిగా సహకరించాలని కోరారు .ఈ కార్యక్రములో స్థానిక మహిళలు నాగమణి, సీడీఓ శ్రీరామ్, స్థానికులు పాల్గొన్నారు.

## అమ్మ హెల్పింగ్ హార్ట్స్
# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**- రక్తదానంతో నలుగురి ప్రాణాలు నిలపండి**

**- చోడవరం ఇన్‌ఛార్జి సి.ఐ, ఎం.శ్రీనివాసరావు**



రక్తదాన శిబిరం సందర్శిస్తున్న చోడవరం సి.ఐ,ఎం.శ్రీనివాసరావు

చోడవరం : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో అమ్మ హెల్పింగ్ హార్ట్స్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రక్తదాన శిభిరానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా చోడవరం స్టేషన్ ఇన్‌చార్జి సి.ఐ, ఎం.శ్రీనివాస రావు, ఎస్.ఐ, డి.లక్ష్మీనారాయణ,ఎస్.ఎ. మునాఫ్‌లు పాల్గొని రక్తదాన శిభిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా సి.ఐ శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని, ఇలా చేసిన రక్తదానం వలన నలుగురు ప్రాణాలను నిలిపిన వారవుతారన్నారు. రక్తదానంపై సమాజంలో మరింత అవగాహన పెంపొందించాలన్నారు. అనంతరం స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొన్నవారికి దృవ పత్రాలు, డోనర్ కార్డులు అందచేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ హెల్పింగ్ హార్ట్స్ సభ్యులు గూనూరు రాజు, సుధాకర్, గణేస్, ప్రసాద్, అనీల్, పందిరి శ్రీను,ఓరుగంటి నెహ్రు, రాయపురాజుపేట బొడ్డేడ నాగ గంగాధర్, బయ్యవరపు నాగరాజు, గోవాడ పవర్ యూత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

### పోలీస్ సిబ్బంది పిర్యాదు ధారునితో స్నేహబావంతో మెలగాలి

రాష్ట్ర డీజీపీ గౌతమ్ సవాంగ్ ఉత్తర్వుల మేరకు వెస్ట్ సబ్ డివిజన్ ఎ .సి.పి గా బాద్యతలు స్వీకరించిన జి .స్వరూపా ఈసందర్భంగా మాట్లడుతూ ముఖ్యంగా మహిళలకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించే విదంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనేక బలమైన చట్టాలు తీసుకు వచ్చాయని గుర్తు చేశారు . మహిళలకు భద్రత కల్పించే విదంగా ఏర్పాటు చేసిన శక్తి టీం తో సమావేశమై వారిని సమన్వయ పరుస్తు పని చేస్తామన్నారు . కేసుల విషయంలో రాజీ పడే ప్రశక్తే లేదని పెండిగ్ కేసుల పరిష్కారం పై దృష్టి సారిస్తామన్నారు . స్టేషనలలో పిర్యాదు దారుడిని ఇబ్బందులకు గురిచేసిన లేక కేసుల విషంలో వేధింపులకు గురిచేసిన నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని ఈసందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేసారు. అలాగే కేసుల పరిష్కారంలో విషయంలో లేదా పిర్యాదు ధారునివద్ద అవినీతికి పాల్పడితే అటువంటి సిబ్బంది పై తక్షణం చార్జ్ మెమోల జారీ చేసి శాఖ పరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు .

ముఖ్యంగా విశాఖ నగరం అవివృధి చెందడంతో కొంతమంది గ్రూపులు గా ఏర్పడి ల్యాండ్ గ్రాఫింగ్ లకు పాల్పడుతునట్లు తన దృష్టికి వచ్చిందని ల్యాండ్ గ్రాఫింగ్ లకు పాల్పడితే అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు .

అదేవిదంగా రౌడీ యిజాన్ని నిర్మూలించే విదంగా రౌడీ సీటర్ల కదలికలపై దృష్టి సారిస్తామని అన్నారు . అలాగే ప్రతి ఒక్కరి కి చట్టాలపై పూర్తి స్థాయి అవగహన కల్పించే విదంగా ప్రతి స్కూల్ , కళాశాల లో విద్యార్థులకు చట్టాలపై పూర్తి స్థాయిలో అవగహన సదస్సులు నిర్వహిస్తామని వివరించారు . ప్రస్తుతం వున్న ఫ్రెండ్లి పోలీసింగ్ వ్యవస్థని మెరుగుపరుస్తూ ముందుకెళ్తామని అన్నారు . అంతకు ముందు వెస్ట్ సబ్ డివిజన్ పరిది లో వున్న ఆయ పోలీసు స్టేషన్ సి.ఐ మరియు ఎస్ .ఐ లతో సమిక్ష సమవేశం నిర్వహించిన ఆమే సంబందిత స్టేషన్ లలో వున్న పెండింగ్ కేసులపై ఆరా తీసారు .

కాగ విశాఖ వెస్ట్ సబ్ డివిజన్ తోలి మహిళా ఎ .సి.పి గా బాద్యతలు స్వీకరించిన ఆమేకు సిబ్బంది తో పాటుగా పలువురు అబినందనలు తెలియజేశారు.

### ఏపీ అగ్నిమాపకశాఖలో త్వరలో ఉద్యోగాల భర్తీ

హోంమంత్రి అభిప్రాయ పడ్డారు. ఓఎంజీసీ వంటి గ్యాస్ ప్రాజెక్టులు ఉన్న చోట కూడా కొత్త స్టేషన్ల ఏర్పాటు చేస్తామని సుచరిత తెలిపారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు సహాయసహకారాలు అందించడానికి ఫైర్ సిబ్బంది ముందుంటారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫైర్ స్టేషన్‌లను త్వరలోనే పూర్తి చేస్తామని సుచరిత స్పష్టం చేశారు. అలాగే సిబ్బంది సమస్యలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిబ్బంది కొరత ఉన్న నేపథ్యంలో వాటిని కూడా త్వరలోనే భర్తీ చేస్తామన్నారు.

### వెస్టిండీస్ టూర్‌కు ధోనీ దూరం

తాను అందుబాటులో ఉండట్లేదని ఏకంగా ధోనీనే వెల్లడించినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. 'బీసీసీఐ ఉన్నతాధికారిని మహేంద్రసింగ్ ధోనీ వ్యక్తిగతంగా కలిసి వెస్టిండీస్ టూర్‌కు ఎందుకు దూరమవుతున్నాననే విషయాన్ని సమగ్రంగా వివరించాడు. టెరిటోరియల్ ఆర్మీ పారాచూట్ రెజిమెంట్‌లో ధోనీ లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో కొనసాగుతున్నాడు. మూడు విషయాలపై క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నాం. క్రికెట్‌కు ధోనీ ఇప్పుడే వీడ్కోలు పలకట్లేదు. పారామిలటరీ రెజిమెంట్‌లో సేవలందించేందుకు రెండు నెలల సెలవు మాత్రమే తీసుకుంటున్నాడు. ప్రపంచకప్ కన్నా ముందే మహీ దీనిపై నిర్ణయానికి వచ్చాడు. ఇదే విషయాన్ని కెప్టెన్ విరాట్ కోహ్లీతో పాటు సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్‌కు తాము తెలియజేశామని' బీసీసీఐ అధికారి ఒకరు పేర్కొన్నారు.

### షీలా దీక్షిత్ కన్నుమూత

అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చారు. షీలా మామగారు ఉమాశంకర్ దీక్షిత్ స్వాతంత్ర్య సమరయోధుడు. ఇందిరాగాంధీ ప్రభుత్వంలో ఆయన కేబినెట్ మంత్రిగా కూడా పనిచేశారు. ఆ సమయంలో షీలా తన మామయ్యకు ఎన్నో విషయాల్లో సాయంగా ఉండేవారట. పాలనా వ్యవహారాల్లో ఆమె ప్రతిభను మెచ్చి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆమెను యునైటెడ్ నేషన్స్ కమిషన్‌లో భారత ప్రతినిధిగా నామినేట్ చేశారు.

**అలా రాజకీయాల్లోకి వచ్చిన షీలా..**

1984లో యూపీలోని కన్నౌజ్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1986-89 మధ్య కేంద్ర మంత్రిగా వ్యవహరించారు. 1998 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమిపాలైన షీలా.. అదే సంవత్సరం దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి 2013 వరకు రాజధానికి సీఎంగా కొనసాగారు. సుష్మా స్వరాజ్ తర్వాత దిల్లీకి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండో మహిళ షీలానే కావడం విశేషం.

2013 అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీలో కాంగ్రెస్ ఓటమిపాలైన తర్వాత 2014 మార్చిలో షీలా కేరళకు గవర్నర్‌గా నియమితులయ్యారు. అయితే కొన్ని కారణాల వల్ల ఐదు నెలలకే ఆమె ఆ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 2017లో జరిగిన యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో షీలాను కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించినప్పటికీ ఆమె ఆసక్తి చూపలేదు. తిరిగి దిల్లీకి వచ్చిన ఆమె ఈ ఏడాది జనవరిలో దిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు.

షీలాకు ఇద్దరు పిల్లలు. కుమారుడు సందీప్ దీక్షిత్ 15వ లోక్‌సభకు తూర్పు దిల్లీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. కుమార్తె లతికా సయ్యద్. షీలా భర్త వినోద్ దీక్షిత్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్)లో పనిచేసేవారు. ఆయన గతంలో గుండెపోటుతో మరణించారు.

### ఏపీలో 4వేల మందికో వార్డు సచివాలయం!

భవనాల్లో వేటిలోనైనా వార్డు సచివాలయం ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. జూలై 22 తేదీన నియామకాల నోటిఫికేషన్ చేపట్టి ఆగస్టు 16 తేదీ నుంచి సెప్టెంబరు 15 లోగా నియామకాలను పూర్తి చేయనున్నారు. అక్టోబరు రెండో తేదీ నుంచి గ్రామ సచివాలయాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో వార్డు సచివాలయాలు పనిచేయనున్నాయి.

# సమిష్టిగా పనిచేద్దాం గ్రేటర్ పీఠం సాధిద్దాం

-టీడీపీ అర్బన్ అధ్యక్షులు రెహమాన్



విశాఖసిటీ : విశాఖ అర్బన్ జిల్లా ఎస్.సి, ఎస్.టి అనుబంధ కమిటీ కార్యవర్గ సమావేశం అర్బన్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్.ఏ. రహమాన్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయం లో సమావేశం జరిగినది. ఈ సమావేశం లో విశాఖ అర్బన్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. ఏ .రహమాన్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో లోపాలను సరిదిద్దుకొని సమిష్టిగా పని చేసి టి.డి.పి సత్తా చాటుదామని అన్నారు. ఎన్నికలలో గెలుపోటములు సహజమని, ఓటమికి గల కారణాలను సమీక్షించుకుని స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలో అనుబంధ సంఘాలకు ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు. సామాజిక మాధ్యమాలు శ్రేణులు విస్తృతంగా వినియోగించుకోవాలని అన్నారు.ఈసమావేశం లో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు , ఎస్.సి సెల్ అధ్యక్షులు పుచ్చా విజయ్ కుమార్, ఎస్.టి. సెల్ అధ్యక్షురాలు మల్లెపూల నిర్మల కుమారి, ఎస్.సి సెల్ ప్రధాన కార్యదర్శి పాసర్లపూడి జయరాజు (జాన్) మరియు కార్యవర్గం, జిల్లా నాయకులు పాల్గొన్నారు

# కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి



అచ్యుతాపురం : కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ,రుణాలు ఇవ్వాలని కౌలు రైతు సంఘశీ జిల్లా కార్యదర్శి ఏ బాలకృష్ణ డిమాండ్ చేశారు .శనివారం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతులు తహశీల్దార్ కార్యలయం వద్ద నిర్వహించిన దర్నా లో ఆయన పాల్గొన్నారు .ఈ దర్నాలో సదాశివరావు ,రామునాయుడు ,బ్రమ్మాజీ ,నాగేశ్వరరావు ,కె అప్పారావు ,బుజ్జి , కౌలు రైతులు పాల్గొన్నారు .

# భీమిలిలో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని

## మంత్రి అవంతికి వినతి

భీమునిపట్నం : భీమిలీ మున్సిపాలిటీలో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరుతూ భీమిలి శాసనసభ్యులు రాష్ట్ర పర్యాటక శాఖ మాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తో ఫోరం ఫర్ బెటర్ భీమిలి వ్యవస్థాపక అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణమూర్తి శనివారం ఆయన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సుమారు 50 వేల మంది నివసిస్తున్న భీమిలి మున్సిపాలిటీ లో త్రాగునీటి కష్టాలు ఏళ్ల తరబడి ఉన్నాదని ఈ విషయాన్ని తెలియ జేయుటకు చింతిస్తున్నామని, భీమిలిలో ఎక్కువమంది ప్రజలు ఇప్పటికీ కూడా త్రాగునీటికి మునిసిపల్ కుళాయి నీటి పైన ఆధార పడుతున్నారని, దివంగత మహానేత స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భగీరథ మంచినీటి పథకంలో భాగంగా 17 కోట్లు కేటాయించడం జరిగిందని, దానిద్వారా ఇక్కడి ప్రజలకు 200 రూపాయలకే కుళాయి కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని, జలాశయాల ద్వారా వస్తున్న నీటిని తగరపువలస వాటర్ ట్యాంక్ వద్ద క్లోరినేటెడ్ చేయడం జరుగుతుంది, కానీ ఫిల్టర్ చేయడం లేదనీ , అందువల్ల ప్రజలకు త్రాగడానికి కూడా బురద నీరు సరఫరా అవుతు న్నాదని బసవ కృష్ణ మూర్తి మంత్రి అవంతి శ్రీనివాసరావుకు వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని త్వరితగతిన వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుంటానని హామీ ఇచ్చారని బసవకృష్ణమూర్తి తెలిపారు.



# ట్యాంకర్లతో నారుమడులకు తడులు

మాకవరపాలెం : ఆషాడం వచ్చిన వర్షం జాడ లేకపోవడంతో నారుమడులను కాపాడటం కోసం రైతులు కష్టం అంతా ఇంతా కాదు. నదులు, చెరువుల్లో చుక్కనీరు లేకపోవడంతో నారు మడులకు ట్యాంకర్లతో నీటిని తీసుకువచ్చి తడులు పెడుతున్నారు. ఇప్పటికే నారు వేసి 22 రోజులు కావడంతో చిరుజల్లులకు నారు పైకి రావడంతో వాటిని కాపాడే ప్రయత్నంలో రైతులు తీవ్ర ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఎన్నడూ లేని విధంగా రోజురోజుకు ఎండలు మండిపోతున్నాయి. దీంతో నారుమడులను కాపాడు కోవాలని రైతులు ట్యాంకులతో మూడు రోజులకోసారి నీటి తడులు అందిస్తున్నారు. ఒక ట్యాంకు నీరు 1000 రూపాయలు ధర పలుకుతుందని రైతులు తెలిపారు. వర్షం ఎప్పుడు వస్తుందా అని రైతులు ఆశాశం వైపు ఎదురు చూస్తున్నారు.

## నేడు ఇండోర్ స్టేడియం ప్రారంభం

యలమంచిలి రూరల్ : యలమంచిలి పట్టణంలో రూ.2.65 కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రి ముత్తంశెట్ట శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే కన్నబాబురాజు ప్రారంభించనున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోదెపు గోవింద్, కస్సా రవికుమార్, బెడవాడ నాగేశ్వరరావు, ఎం.సత్య నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ప్రభుత్వ భూమిలో నిర్మించిన

## పాకల తొలగింపు



భీమునిపట్నం : భీమిలీ మండలం, కుమ్మరిపాలెం గ్రామం సర్వే నంబర్ 87 లోని ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఆరు పాకలను శుక్రవారం తహసిల్దార్ కె.వి ఈశ్వరరావు ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ సిబ్బంది పొక్లెయిన్ సాయంతో తొలగించారు. అక్కడ సమీపంలో ఉన్న పునాదిని కూడా తొలగించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఆక్రమణలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# భక్తి, శ్రద్ధలతో సామూహిక లక్ష్మీ గణపతి హొూమం



చోడవరం : పట్టణంలోని స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో ఆషాడ బహుళ శుద్ధ చవితి సందర్భంగా సామూహిక లక్ష్మీగణపతి హోమ పూజా కార్యక్రమాన్ని శనివారం అత్యంత భక్తి,శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్, అర్చకులు కొడమంచిలి చలపతిరావు, పురోహితులు దవళ ప్రసాద్ తదితరులు పాల్గొని హోమం నిర్వహించారు. అనంతరం కార్యసిద్ధి విఘ్నేశ్వరస్వామికి విశేష పూజలు నిర్వహించారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. దేవాదాయశాఖ ఈవో యస్.వి.వి.సత్యనారా యణ మూర్తి, స్థానికులతో పాటు వివిధ ప్రాంతా లకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత చోడవరం కోసం విద్యార్ధుల భారీ ర్యాలీ

**- ప్లాస్టిక్ మహమ్మారిని తరిమి కొడితేనే భావితరాలకు భవిష్యత్తు**
**- చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి- రామ్ నరేష్ బర్లంగి**

చోడవరం : రోజురోజుకు పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్ధాలను పూర్తిగా నిర్మూళించి చోడవరం పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చి దిద్దాలంటూ శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛ భారత్ స్పూర్తితో గ్రామ పంచాయతీ, ఫోరమ్ ఫర్ బెటర్ చోడవరం ఆధ్వర్యంలో ప్రభుత్వ సంస్థలు, వ్యాపార సంఘాలు, విద్యార్ధులు సమన్వయంతో ప్లాస్టిక్ రహిత చోడవరంపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్ నరేష్ బర్లంగి, చోడవరం ఇన్చార్జి సి.ఐ,ఎం.శ్రీనివాసరావు పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్ నరేష్ మాట్లాడుతూ విచ్చలవిడిగా పేరుకు పోతు మన నిత్య జీవితంలో భాగమైన ప్లాస్టిక్ను తరిమి కొడితేనే భావితరాల భవిష్యత్తు ఉంటుందని, దీనికి ప్రతి ఒక్కరు చిత్త శుద్ధితో భూ మండలం వినాశనానికి, వాతావరణ సమతుల్యతను దెబ్బతీయడం, సమస్థ రోగాలకు కారణమైన ప్లాస్టిక్ను పూర్తి స్థాయిలో నిర్మూలించి ప్లాస్టిక్ రహిత చోడవరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారాలు అందించాలన్నారు. సి.ఐ మాట్లాడుతూ మానవుని మనుగడ ప్రశ్నార్ధకం చేస్తున్న ప్లాస్టిక్ తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం చోడడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుంచి విద్యార్ధులతో కలసి ప్రధాన రహదారి మీదుగా కొత్తూరు జంక్షన్ వరకు వివిధ నినాదాలతో భారీర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వాడకం నిర్మూళనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చోడవరం



ఎస్.ఐ,లు డి.లక్ష్మీనారాయణ, ఎస్.ఎ.మునాఫ్, బుచ్చిరాజు,ఆర్క్ ప్రసాద్, ఫోరమ్ ఫర్ బెటర్ చోడవరం కన్వీనర్ బలరాం, దేముడు మాస్టారు,రిటైర్డు మిలట్రీ అధికారి సత్యనారాయణ, ప్రేమ సమాజం రాజు, ప్రముఖ రంగస్థల నటులు సుబ్బరాజు, ఆడమ్స్ వెంకటరావు, పెద్దినాయుడు, ఎం.వి.స్వామి,పోలీస్ సిబ్బంది, చోడవరం ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీని కలసిన విశాఖ ఎంపీ ఎంవీవీ




అమరావతి : ఆంధ్రప్రదేశ్ డీజీపీ గౌతమ్ సవాంగ్ ని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ ఎంవీవీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పలు సంస్కరణలు తీసుకు రావాల్సిన అవసరాన్ని డీజీపీ కి వివరించారు.

అలాగే నేరనియంత్రణకు నూతన సాంకేతిక విధానాలను అవలంభించాల్సిన ఆవశ్యకతను వివరించారు. దీనిపై డీజీపీ సానుకూలంగా స్పందించారు.

ఫ్రెండ్లీ పోలీ సింగ్ విధానాన్ని మరింత ముందుకు తీసుకుని వెళ్లాలని కోరారు. అలాగే తన పార్ల మెంట్ పరిధిలో పలు పోలీస్ స్టేషన్ల భవ నాలు శిధిలా వ్యవస్థకు చేరాయని చెబుతూ, వీలైనంత వరకూ వాటి స్థానంలో నూతన భవనాలను నిర్మించే ఆలోచన చేయా లని ఎంపీ ఎంవీవీ వివరించారు.

# సిఎస్ఆర్ నిధులు వెనుకబడిన ప్రాంతాలలో ఖర్చు చేయాలి

**రాష్ట్ర పర్యాటక, క్రీడల శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు**



**వీఎంఆర్డిఎ అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాస్కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న కరణం ధర్మశ్రీ**



విశాఖపట్నం : పరిశ్రమలు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా వెచ్చించే నిధులను వెనుకబడిన ప్రాంతాలలో, అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాలలో ఖర్చు చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ కంపెనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధులను జిల్లా కలెక్టరు సూచనలను అనుసరించి ప్రాంతాలు రంగాలలో ఖర్చు చేయాలన్నారు. వెనుకబడి ఉన్న ప్రాంతాలు రంగాలు స్థానిక శాసన సభ్యులతో పాటుగా కలెక్టర్ కు కూడా అవగాహన ఉంటుందన్నారు. పార్లమెంటు చట్టం ప్రకారం కంపెనీలు ఆర్జించిన లాభాలలో 2% సదరు కంపెనీ మూలంగా నష్టం జరుగుతున్న ప్రాంతాలు, ఉన్న ప్రజల సంక్షేమం అభివృద్ధి కొరకు ఖర్చు చేయవలసి ఉందన్నారు. పరిశ్రమల స్థాపన లో భూములు కోల్పోయిన వారికి కంపెనీలలో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. తమ ప్రభుత్వం కంపెనీలకు వ్యతిరేకం కాదని, బాధిత ప్రజలకు అభివృద్ధి సంక్షేమమే తమ సూత్రమని, కంపెనీలకు ఎటువంటి సంఘ పరమైన అవాంతరాలు ఎదురైనా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని త్వరలో లక్ష ఉద్యోగాలు కల్పిస్తున్నామని, కంపెనీల ద్వారా కూడా స్థానికులకు ఎక్కువగా ఉద్యోగాలు కల్పించాలని ఆదేశించారు. ఎక్కువ వెనుకబడి ఉన్న విశాఖ ఏజెన్సీలో చిన్న, మధ్య తరహా కంపెనీలను ఏర్పాటు చేయాలని కోరారు. ఏజెన్సీలో రేటుకు భూములు లభిస్తాయని, ప్రోత్సాహకాలు ఎక్కువగా ఉంటాయని చెబుతూ అవసరమైన రక్షణ ప్రభుత్వం కల్పిస్తుందని హామీ ఇచ్చారు. చోడవరం మాడుగుల అరకు పాడేరు నియోజకవర్గాలను ఎంపిక చేసుకోవాల్సిందిగా కోరారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలైన గెయిల్, హెచ్ పి సి ఎల్, ఐ ఓ సి, కంపెనీలు సి ఎస్ ఆర్ ఫండ్స్ గా జిల్లాకు రూ.ఐదు కోట్లు చొప్పున మంజూరు చేయాలన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత అంటే ఉపయుక్తంగా ఫలవంతంగా ఉండే పనులు చేయాలన్నారు. గాలి నీరు కావాలంటే మొక్కలు పెంచాలని, మొక్కలు పెంచితే వర్షాలు పడతాయని గుర్తించి కాలుష్యాన్ని నివారించాలని ఆ దిశగా సిందిగా మంత్రి కోరారు. వివిధ కంపెనీల ప్రతినిధులు తాము చేపట్టిన సామాజిక బాధ్యత పనులను గూర్చి మంత్రికి తెలియజేశారు. అనంతరం మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమావేశం వివరాలను వారికి తెలియజేశారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు జిల్లాలోని ఫ్యాక్టరీలలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ నిబంధనలు అతిక్రమించకుండా ముందస్తు చర్యలు చేపడతామని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సీఎస్ఆర్ నిధుల ఖర్చు గూర్చి అడుగగా వైద్యం విద్య పర్యావరణ ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ఈ సమావేశంలో వీఎంఆర్డిఎ అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాస్, పార్లమెంటు సభ్యులు ఎంవి సత్య నారాయణ, డాక్టర్ బి వి సత్యవతి, జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, జెసి యల్ శివశంకర్, జెసి 2 వెంకటేశ్వరరావు, ఆర్డీవో తేజ్ భరత్ శాసన మండలి సభ్యులు పి వి ఎన్ మాధవ్, బి ఎన్. జగదీశ్వర రావు. డి రామా రావు, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, యు వి రమణ మూర్తి రాజు, కరణంధర్మ శ్రీ, శెట్టి పాల్గుణ, కే భాగ్యలక్ష్మి, హెచ్పిసిఎల్, విశాఖ పోర్టు ట్రస్ట్, గంగవరం పోర్టు, ఐఓసీ దివీస్ బ్రాండిక్స్ మొదలైన 50 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 177 కేజీల గంజాయి పట్టివేత

నర్సీపట్నం : విశాఖ ఏజెన్సీ నుంచి అక్రమంగా తరలిస్తున్న 177.5 కేజీల గంజా యిని నర్సీపట్నం ఎక్సైజ్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు ఎక్సైజ్ సిఐ సంతోష్ ఆధ్వర్యంలో పోలీసులు పెదబొడ్డేపల్లి జంక్షన్ వద్ద తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఏపి 31 సిహెచ్ 1205 నెంబరు గల కారులో గంజాయిని గుర్తించారు. కారులో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు నిందితులను పట్టుకొని వారి వద్ద నుంచి గంజాయిని స్వాదీనం చేసుకొని వారిని అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు.




పట్టుబడిన గంజాయితో ఎక్సైజ్ పోలీసులు

# విద్యాప్రమాణాలు పెంపుదలకు కృషి



భీమునిపట్నం : భీమిలి మండలం సింగనబంధలో ఉన్న ఓక్రిడ్జ్ అంతర్జాతీయ పాఠశాల లో కేంబ్రిడ్జ్ లో ఎం ఐ.టి యూనివర్సిటీ అమలుచేస్తున్న నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెడుతున్నామని ఓక్రిడ్జ్ ప్రిన్సిపల్ బిజు బేబీ తెలిపారు. శుక్రవారం ఓక్రిడ్జ్ అంత ర్జాతీయ పాఠశాల లో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మస్సా చుసెట్స్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ సహ కారంతో నోర్డ్ అంగ్లియా ఎడ్యుకేషన్ త్వరితంగా అభివృద్ధి చెందుతున్న మన ప్రపంచంలో వయోజన జీవిత దశకు విద్యార్ధు లను సమాయత్తం చేయుట కొరకు విద్యార్ధులకు సైన్స్ టెక్నాలజీ ,ఇంజినీరింగ్, ఆర్ట్ అండ్ మేథ్స్ యొక్క పరస్పర మైన క్రమ శిక్షణా పూరిత అబ్యాసం ద్వారా భవిష్యత్ పరిశోదనకు అవసరమైన బదిలీ నైపుణ్యతలను పిల్లలకు తెలియజేస్తామని చెప్పారు. ఈ రంగాల లో ముందంజలో ఉన్న ఎం.ఐ.టి పరి శోధకులు శాస్త్రవేత్తలు నిపుణులు ద్వారా విద్యార్ధులు నేర్చుకుం టారని తెలిపారు . యేల్ విశ్వవిద్యాలయం పరిశోదన శాస్త్ర వేత్త డాక్టర్ పల్లవి మాట్లాడుతూ విన్నూ త శిక్షణా కార్యక్రమం లో రాబోయే ఎం ఐ టి సమీక్ష అంశం ప్రయోగాత్మక చిత్రాల ద్వారా సైన్స్ పరిశోదన రంగాల్లో వర్క్ షాపులు విద్యార్థులకు నిర్వహిస్తామన్నారు. నోటా టెక్నాలజీ భవిష్యత్ నగరాల నిర్మాణం లో, జన్యు సంబంధ, ఇంజినీరింగ్ అంశాలపై ద్రుష్టి పెడతా మన్నారు.స్కూల్ డైరెక్టర్ నళినీ శ్రీవాస్తవ మాట్లాడాతూ లండన్ లో కేంబ్రిడ్జ్ కేంద్రంగా ఉన్న ఎంఐటి విశ్వ విద్యాలయం లో అమలు చేస్తున్న ఈ విద్యా విధానంను దేశంలో మొదటి సారిగా ఓక్రిడ్జ్ పాఠశాలలో ప్రవేశ పెడుతున్నామని తెలిపారు.

# వైసీపీలోకి పలువురు చేరిక



పరవాడ : పరవాడ వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో శుక్రవారమువెన్నెలపాలెం గ్రామానికి చెందిన వెన్నెల అప్పారావు (ఇంజినీర్ అప్పారావు) వారి అనుచరులతో వైఎస్సార్ పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు.వీరికి వైఎస్సార్ పార్టీ రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు పైల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు సిరిపురపు అప్పలనాయుడు, చుక్క రామునాయుడు, జూనియర్ అప్పలనాయుడు, వెన్నెల సన్యాసిరావు, చల్లా కనకారావు లు ఆయనకు కండువా కప్పి పార్టీ లోకి అహ్వానించారు.అనంతరము వెన్నెలఅప్పారావు మాట్లడుతూ రాష్ట్రాభివృద్ధివైసిపి ప్రభుత్వముతోనే సాద్యపడుతుందనీ అన్నారు. నవరత్నాలు పథకము మెచ్చి మావర్గంఅంతా వైసిపితీర్ధం పుచ్చు కున్నా మనీ ఈసందర్భంగాఅయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూండ్రపు సీతారామయ్య, బురద రాజు, బొంది అచ్చిబాబు, వెన్నెల నరసింగరావు, పెదిసెట్టి శేఖర్, బొండా కనకారావు, గొర్లె ఎరుకునాయుడు, గొర్లె గోపీ, బండారు రామారావు, కోన రామారావు, వాసు, గోవిందు,హరేష్ టీవీ అప్పారావు, నరేష్ పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### తాలిబన్‌తో చర్చలు

అమెరికా, తాలిబన్ల మధ్య దోహాలో ఏడు విడుతల చర్చలు జరిగాయి. అంతకు ముందు ఆఫ్ఘనిస్థాన్‌లోని భిన్నపక్షాల మధ్య చర్చలు రష్యాలో సాగాయి. అయితే ఆఫ్ఘనిస్థాన్‌లో ఉన్నది అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వం కనుక, దానితో చర్చలు జరుపబోమని తాలిబన్లు ఎంతోకాలంగా అంటున్నారు. చివరికి మధ్యేమార్గం అనుసరించారు. ఇటీవల దోహాలో ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వ అధికారులు తాలిబన్లతో చర్చలు జరిపారు. అయితే ప్రభుత్వ అధికారులుగా కాకుండా వ్యక్తిగత హోదా పేర చర్చలకు హాజరయ్యారు.

ఆఫ్ఘనిస్థాన్ శాంతిచర్చలు కీలకదశకు చేరుకున్న ఈ దశలో భారత్ ఎంతో చతురతతో వ్యవహరిం చవలసి ఉన్నది. ఇప్పటివరకు భారత్ తాలిబన్లతో అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నది. కానీ మరో వైపు అమెరికా సహా అన్ని తాలిబన్లతో పీకలలోతున చర్చల్లో మునిగిపోయాయి. ఈ దేశాలన్నీ ఏదో ఒక దశలో తాలిబన్లను ఉగ్రవాదులుగా విమర్శించినవే. కానీ మారిన పరిస్థితుల దృష్ట్యా చర్చల్లో చురుగ్గా పాల్గొంటున్నాయి. అమెరికాకు, తాలిబన్లకు, ఆఫ్ఘనిస్థాన్‌లోని భిన్నవర్గాలకు మధ్య చర్చలు సాగే విధంగా పురికొల్పుతున్నవి జర్మనీ, ఖతర్ దేశాలు. ఖతర్ ఈ చర్చలకు వేదికగా మారి తే, తెరవెనుక రాయబారాలను జర్మనీ సాగిస్తున్నది. ఈ నేపథ్యంలోనే భారత్‌కు తాజా పరిస్థితిని వివరించి కలుపుకపోవడానికి జర్మనీ దౌత్యవేత్త మార్కస్ పోట్జెల్ ఢిల్లీ చేరుకున్నారు. తమ దేశం తరఫున ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ వ్యవహారాలన్నీ ఈయనే చూసుకుంటున్నారు. ఈ నెల 12వ తేదీన బీజింగ్‌లో జరిగిన సమావేశంలో అమెరికా, చైనా, రష్యాతోపాటు పాకిస్థాన్ కూడా పాల్గొన్నది. పాకిస్థాన్ చురుకైన పాత్ర వహించాలన్న అభిప్రాయాన్ని అమెరికా, చైనా, రష్యా వ్యక్తంచేశాయి. భారత్ అమెరికా బాటలోనే నడుస్తూ సొంత విధానాన్ని రూపొందించుకోలేకపోయింది. అమెరికా మద్దతుతో కొనసాగుతున్న ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూపోయింది. కానీ ఆఫ్ఘనిస్థాన్ అష్రాఫ్ ఘనీ ప్రభుత్వానికి ప్రజా పునాది లేదు. విదేశీ సేనల మద్దతు లేకపోతే నిలబడలేదు. ఈ దశలో కూడా భారత్ ఆఫ్ఘనిస్థాన్‌లోని అన్నిపక్షాలకు భాగస్వామ్యం ఉండాలని, రాజ్యాంగాన్ని గౌరవించాలని అంటూ కొన్ని ప్రాతిపదికలను సూచిస్తున్నది. ఈ ప్రాతిపదికలు పరోక్షంగా తాలి బన్లకు వ్యతిరేకంగా, ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వానికి అనుగుణంగా ఉన్నాయి. మార్కస్ పోట్జెల్ పర్య టన తర్వాత భారత్ వైఖరి ఎట్లా ఉంటుందనేది ఆసక్తిదాయకంగా మారింది.

అమెరికాతోపాటు చైనా, రష్యా, ఇరాన్ తదిత ర దేశాలు తాలిబన్ల పట్ల తమ వైఖరిని హటాత్తు గా మార్చుకోవడానికి అనేక కారణాలు దోహద పడ్డాయి. ఇందులో ప్రధానమైనది తాలిబన్లను రూపుమాపడం సాధ్యం కాదనీ, ఆ సంస్థ అంగీ కారం లేకుండా ఆ దేశంలో ఏ పనీ జరుగదనీ ఇతర దేశాలు భావిస్తున్నాయి. తాలిబన్లు ఉగ్ర వాద సంస్థగా కాకుండా ప్రాతినిధ్య సంస్థగా కొం త పరివర్తన చెందడం మరో పరిణామం. అమెరి కా అధ్యక్షుడు ట్రంప్ ఈ యుద్ధానికి ముగింపు పలుకాలని భావించడం ఇంకో కారణం. ఈ యుద్ధం కోసం ఏటా 45 బిలియన్ డాలర్లు ఖర్చుచేయడాన్ని ట్రంప్ జీర్ణించుకోలేకపోతు న్నారు. తాలిబన్లతో చర్చలు జరిపి, వారి నుంచి హామీలను పొంది, తమ సేనలను ఉపసంహరిం చుకోవాలనే నిర్ణయానికి వచ్చారు. తాలిబన్ల మూలంగా తమ దేశాలలో ఇస్లామిక్ తీవ్రవాద సంస్థలు విస్తరిస్తున్నాయనే ఆందోళనతో చైనా, రష్యా, మధ్య ఆసియా దేశాలు చర్చలకు సము ఖత చూపాయి. అమెరికా కన్నా చాలాముందే ఈ దేశాలు తాలిబన్లతో చేతులు కలిపాయి. పశ్చిమాసియాలో భీకరమైన పాత్ర పోషించిన ఇస్లామిక్ స్టేట్ తీవ్రవాదులు ఆఫ్ఘనిస్థాన్‌లోకి ప్రవేశిం చడం మొదలుపెట్టారు. సిరియా, ఇరాక్ తదితర దేశాలలోని శత్రు పక్షాలను దెబ్బకొట్టడానికి ఐఎ స్ తీవ్రవాదాన్ని అమెరికానే సృష్టించిందనే అభిప్రాయం చైనా, రష్యా, ఇరాన్ తదితర దేశాలకు ఉన్నది. ఐఎస్‌ను కట్టడి చేయడానికి తాలిబన్లతో చెలిమి చేయడం మంచిదని ఇరాన్ ఇతర దేశాలు నిర్ణయించుకున్నాయి. మొదట తాలిబన్ వ్యతిరేక కూటమిలో ఉన్నప్పటికీ, ఇరాన్ ఆ సంస్థతో లోపాయి సంబంధాలను కలిగి ఉన్నది. భవిష్యత్తులో అమెరికాతో పోరాటానికి తాము సహకరి స్తామనే సంకేతాన్ని ఇరాన్ తాలిబన్లకు ముందే ఇచ్చింది. ఇరుగుపొరుగు దేశాలు తాలిబన్లకు మద్ద తు ఇస్తున్నందున, ఇక ఎంతకూ తెగని యుద్ధం చేయడం కన్నా చర్చలు జరుపడం మంచిదని అమెరికా స్థిర నిర్ణయానికి వచ్చింది.

అమెరికా, తాలిబన్ల మధ్య దోహాలో ఏడు విడుతల చర్చలు జరిగాయి. అంతకు ముందు ఆఫ్ఘనిస్థాన్‌లోని భిన్నపక్షాల మధ్య చర్చలు రష్యాలో సాగాయి. అయితే ఆఫ్ఘనిస్థాన్‌లో ఉన్నది అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వం కనుక, దానితో చర్చలు జరుపబోమని తాలిబన్లు ఎంతోకాలంగా అం టున్నారు. చివరికి మధ్యేమార్గం అనుసరించారు. ఇటీవల దోహాలో ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వ అధికారులు తాలిబన్లతో చర్చలు జరిపారు.

# ప్రజా సంక్షేమానికి బీజేపీ పెద్దపీట



అమలాపురం : పేదల ప్రజల సంక్షేమానికి భార తీయ జనతా పార్టీ పెద్దపీట వేస్తుం దని బిజెపి జాతీయ మహిళా మోర్చా ఇంచార్జ్, మాజీ కేంద్రమంత్రి వర్యులు దగ్గుబాటి పురంధరేశ్వరి పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలోని కిరణా మర్చంట్స్ అసోసియేషన్ హాలులో జరిగిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన సమా వేశంలో బిజెపి జాతీయ మహిళా మోర్చా ఇంచార్జ్, మాజీ కేంద్రమంత్రి వర్యులు దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా ప్రతీ 3 సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు కార్యక్రమం భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తుందని, దీనిలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా మరియు పశ్చిమ గోదావరి జిల్లాల ఇంచార్జిగా నియమితులైన నేపథ్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం సమీక్షించేందుకు అమలాపురం రావడం జరిగిందని పురంధరేశ్వరి తెలిపారు. 2014 ఎన్నికల్లో ప్రజలు బీ జే పీ పార్టీని ప్రజలు ఆశీర్వదించారని 5 ఏళ్ల కాలంలో బిజెపి సుపరిపాలన పేదల కోసం ప్రవేశ పెట్టిన పథకాల అమలు చేయడంతో 2019 ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించారని అన్నారు. 2014 లో కొన్ని కారణాల రీత్యా ఆంధ్ర రాష్టానికి ప్రత్యేక హోదా కల్పించేందుకు వీలుగా లేనందు వల్ల ప్రత్యేక హోదాలోని అంశాలతో ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చారని అప్పట్లో అధికార తెలుగుదేశం పార్టీ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు బిజెపి పార్టీ పై నెపం వేశారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి మరల ప్రత్యేక హోదా విషయాన్ని లేవనెత్తుతున్నారు.హోదా కంటే ప్రత్యేక ప్యాకేజీ వల్లే ఎక్కువ మేలు జరుగతుంది. నదీ జలాల కోసం ఇద్దరు ముఖ్యమంత్రులు కూర్చుని మాట్లాడుకుంటే సరిపోదు, ప్రజల ఆమోదం కావాలి. విశాఖపట్నంలో ఎవరో ఒక వ్యక్తి ఉత్తరం వ్రాసారని చర్చిలకు భద్రత ఇవ్వడంతో పాటు పరిసర ప్రాంతాలలో బిజెపి కార్యకర్తలను పోలీసులు ఇంటరాగేట్ చేయడం ఎంత వరకూ సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఒకమంచి వాతావరణం కనపడుతుందని, అలాగే తెలుగుదేశం, బిజెపి, వైసిపి పార్టీలకు చెందిన నాయకులు బిజెపి పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను అర్థం చేసుకుని, వాటిని అనుసరించేవారిని ఎవరినైనా సరే ఆమె పార్టీలకు ఆహ్వానిస్తున్నామన్నారు. సమాజంలో అట్టడగునున్నవారిని సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు బిజెపి ప్రవేశపెట్టిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి బిజెపి సహకరించినా తెలుగుదేశం ప్రభుత్వం తమ తప్పులను కప్పిబీపుచ్చుకోవడానికి బిజిపై దుయ్యబట్టిందన్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోకా వెంకట సుబ్బారావు స్వగృహంలో ఏర్పాటుచేసిన విందులో మాజీ మంత్రి పురందేశ్వరి పాల్గొన్నారు. అనంతరం అమలాపురం 23వ వార్డులో బిజెపి సభ్యత్వ నమోదులో ఆమె పాల్గొన్నారు. రాష్ట్ర అధ్య క్షులు కన్నా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్, మాజీ ఆల్డా ఛైర్మన్ యాళ్ళ దొరబాబు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోకా వెంకట సుబ్బారావు, ఆర్‌వి నాయుడు, ఆకుల వీరబాబు, జంగా రాజేంద్ర ప్రసాద్, దేవాదుల సూర్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సారాయి వద్దు కుటుంబమే ముద్దు



పెదబొడ్డేపల్లిలో ర్యాలీ చేస్తున్న ఎక్సైజ్ సిఐ

నర్సీపట్నం : నర్సీపట్నం ఎక్సైజ్ సిఐ సంతోష్ ఆధ్వర్యంలో జాగృతి కార్యక్రమంలో భాగంగా శనివారం పెదబొడ్డేపల్లిలో సారాకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పురవీధుల్లో ర్యాలీ చేసి సారాయి వద్దు కుటుంబమే ముద్దు అని నినాదాలు చేశారు. అనంతరం ఎక్సైజ్ సిఐ సంతోష్ మాట్లాడుతూ జాగృతి కార్యక్రమం కింద ప్రభుత్వ పరమైన నిరంతర అవగాహన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. సారాయి వల్ల కలిగే నష్టాలను వివరిస్తామన్నారు.

గ్రామాల్లో నాటు నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విఏఒ మల్లిఖార్జునరావుకు సత్కారం

## నూతన విఏఒ మురళీకు ఆహ్వానము





పరవాడ : పరవాడ మండలము వాడచీపురుపల్లి గ్రామంలో మల్లిఖార్జునరావు సుమారుగా నాలుగు సంవత్సరాలు సేవలు అందించి ఇటీవలే బదిలీ అయ్యారు. ఆయన స్ధానంలో మురళి నక్కపల్లినుండి వాడచీపురుపల్లి విఏఓగా బాద్యతలు స్వీకరించారు. బదిలీఅయిన మల్లిఖార్జునరావుకు బురద రాజు, బంది ముత్యాలు, దళాయి రాము, బూస రాజు, కూశీద్రపు తాతాజి, వార్డ్ నెంబర్ రాజు మరియు ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలందరూ సత్కారం చేసి మర్యాద పూర్వకంగా సత్కరించారు. అదేవిధంగా నూతనంగా నియమితులైన వీఏఒ మురళిను పైన తెలిపిన నాయకులు అందరూ ఆహ్వానించారు.

# యువత కృషి, పట్టుదల కలగి ఉండాలి



విశాఖపట్నం : అవంతి విద్యాసంస్థలు అద్వర్యం లో ఇంటర్ ఫీస్ - సక్సెస్ స్టోరీస్ సదస్సు ని అవంతి విద్యాసంస్థలు ( ఇంజనీరింగ్ ఫార్మసీ ) నిర్వహణలో స్థానిక ఆంధ్రా యూనివర్సిటీ లోని వై వీ ఎస్ మూర్తి ఆడిటోరియంలో ఇంటర్ ఫీస్ - సక్సెస్ స్టోరీస్ పేరుతో ఫైనల్ ఇయర్ ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ విద్యార్థుల కొరకు సదస్సు నిర్వహించబడింది. ముఖ్య అతిధిగా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు, అతిధిగా పార్లమెంట్ సభ్యులు ఎం వీ వీ సత్యనారాయణ , ప్రత్యేక అతిధులుగా పుల్లెల శాస్త్రి , నారాయణ , జి. మురళి కృష్ణ, , డాక్టర్ . నాగారాజ, పాల్గొన్నారు సి. మోహన రావు, ప్రిన్సిపాల్ అవంతి ఇంజనీరింగ్ కళాశాల, విశాఖపట్నం సభాధ్యక్షులు వహించారు. ముందుగా ముఖ్య అతిధి, అతిదుల సమక్షంలో దీప ప్రజ్వలనతో సభ ప్రారంభం జరిగింది. సభ అధ్యక్షులు డి.వి మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగ కల్పన విషయంలో అవగాహనా కల్పించేందుకు ప్రస్తుతబ స్తితి గతులు , వివిధ రంగాలలో చేసుకుంటున్న మార్పులు 17 మరియు ఇతర రంగాలలో భవిష్యత్తులో అవగాహన కల్పించేందుకు వివిధ కంపెనీల సీ ఈ ఓ స్థాయి అధికారులను ఆహ్వానించామని అలాగే వారి ద్వారా పేర కల్పించామని 2018-19 సం.లలో అవంతి విద్య సంస్థలలో 41 క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా 550 మంది విద్యార్థులు మంచి కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగాలు పొందారని వారి సక్సెస్ స్టోరీస్ వినిపించటం ద్వారా ప్రస్తుతం ఇంటర్వ్యూలకు హాజరగు వారిని ఉతేజపరచడం అనే సంకల్పనతో ఈ సభను నిర్వహించినట్లు తెలిపారు

ముఖ్య అతిధిగా మంత్రి వర్యులు ముత్తంశెట్టి అవంతి శ్రీనివాస రావు మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటె ఎంత స్థాయికి అయినా ఎదగవచ్చని, స్వామి వివేకానంద, అబ్దులుకలం, లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని, విద్యార్థులు మంచి బాటలో నడవాలని కోరారు. ప్రస్తుత నూతన ప్రభుత్వం విద్యార్థులకు సద్వినియోగం పరుచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు.

ముఖ్య అతిధి విశాఖ ఎం పి ఎం వీ వీ సత్యనారాయణ మాట్లాడుతూ జీవితంలో నిజాయితే ముఖ్యమని, మోసపూరిత వ్యవహార సరళ ఎల్లకాలం నెగ్గదని తెలిపారు. విలువలు గల జీవితం గతపర్చిన ప్రతి పౌరిడి మీద ఉందని తెలిపారు. వచ్చిన చిన్న ఉద్యోగం సంపాదనతో సంతృప్తి చెందక అంచెలంచులుగా ఉన్నత స్థాయి చేరుకొనే విధంగా విద్యార్థులు రచించుకోవాలని తెలిపారు

ప్రత్యేక అతిధి పుల్లెల శాస్త్రి మాట్లాడుతూ గేల్ సెట్టింగ్ కెరీర్ నిర్మాణంతో కీలక పాత్రా పోషిస్తుందని తెలిపారు ప్రతి విద్యార్థి ఐదు నుండి ఏడు కాలంలో తాను ఏ స్థాయిలో ఉండాలనుకుంటున్నాడో ఊహించుకొని. ఆ స్థాయికి చేరుకునేందుకు కావాల్సిన నైపుణ్యం, సామర్థ్యం పంపొందించుకోవాలని తెలియ చేసారు. ఫ్యుమెంట్ గ్రీడ్ టెక్నాలిజీస్ సీ ఈ ఓ మురళి కృష్ణ మాట్లాడుతూ పరిపూర్ణత అనేది ఒక నిర్విరామ యాత్ర అని, సక్సెస్ ఫులుస్టాపులు ఉండవని కామాలు మాత్రమే ఉంటాయని తెలిపారు. డెటుర్మినేషన్, ఫ్యాషన్, ద్వారా విద్యార్థులు తమ లక్ష్యాలను నీదేశించుకోవాలి కోరారు.ఆర్ యల్

నారాయణ మాట్లాడుతూ బీ పి ఓ పరిశ్రమ ఎంతో మందికి ఉద్యోగాలు కలిపిస్తుందని, ఎంత భవిష్యత్తు అందించగల సత్తా పరిశ్రమకు ఉందని తెలిపారు. కమ్యూనికేషన్ టీం వర్క్స్, అధరంచుకోవటం ద్వారా ఈ పరిశ్రమలలో ఉద్యోగ సాధన సాధ్యమని తెలిపారు. డాక్టర్ ఎం . నారాయణ మాట్లాడుతూ, ఫార్మాసిటీ ద్వారా వేలాది మంది ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయని ప్రస్తుత ఫార్మసీ మరియు కంప్యూటర్ సైన్స్ తో కూడిన పరిశోధన ద్వారా మరింత మందికి ఉన్నత స్థాయి ఉద్యోగాలకు అవకాశాలున్నాయని తెలిపారు సూక్ష స్థాయి పరిశీలన, నూతన పరిశోధనలపై ఆసక్తి ఫార్మసీ రంగానికి కావలసిన ముఖ్య అర్హతలేని తెలిపారు.

ఈ సందర్భంలో, అవంతి విద్య సంస్థలు నుండి క్యాంపస్ ఎంపికల ద్వారా 2018-19 సం.లలో వివిధ సంస్థలు విప్రో, టీ సీ ఎస్, సీ టీ ఎస్, టెక్, రమ్ కాస్ట్, ఇంటర్నేషనల్ కి ఎంపికైన సుమారు 550 మందికి నియామక ఉత్వర్యులు అవంతి విద్య సంస్థలు నుండి జ్ఞాపకాన్ని అంద చేసారు వివిధ కంపెనీల సీ ఈ ఓ లను దుశాలువాతో సత్కరించారు ఈ సభలో వైస్సార్సీపీ సిటీ అధ్యక్షులు వంశి కృష్ణ శ్రీనివాస్ , , నిర్మల, అవంతి ఇంజనీరింగ్ కళాశాల, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చందు సుబ్బారావు , డి వీ ఎస్ ఎన్ వీ గాంధీ, డాక్టర్ హరి బాబు, డాక్టర్ . వై శ్రీనివాస రావు, డాక్టర్ చంద్ర శేఖర్,

డాక్టర్ బీ వీ రాజు, అధ్యక్షులు అధిక సంఖ్యలలో విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# ఎన్‌జిజివోఎస్ కాలనీ జివియంసి ప్రైమరీ విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్ వితరణ





అక్కయ్యపాలె : శ్రీశ్రీ సాయి సరిగమప ఉచిత పుస్తక వితరణ కార్యక్రమంలో భాగంగా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు హర్షవల్లి ఆధ్వర్యంలో శనివారం అక్కయ్యపాలెంలోని ఎన్‌జిజిఓఎస్ కాలనీలో వున్న జివియంసి ప్రైమరీ స్కూల్‌లో సుమారు 150మంది విద్యార్థినీ, విద్యార్థులకు నోటు పుస్తకాలు, బుక్ కవర్లు అలాగే బాల్యం విద్యార్థులకు స్లేట్స్(పలకలు) అందించారు. ఈ బుక్స్ వితరణ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన విశాలాంధ్ర స్లేట్ ఇండస్ట్రీస్ పూర్ణామార్కెట్ మస్తాన్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమ నిర్వహణకు సహాయ సహకారాలు అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తదితర ఉపాధ్యాయ సిబ్బందికి శ్రీశ్రీ సాయి సరిగమప సంస్థ అధ్యక్షురాలు హర్షవల్లి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



రాష్టవ్యవసాయసహకార శాఖ మాత్యులు కురసాల కన్నబాబు సోదరుడు సంస్కరణ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్ ఛార్జ్. డాక్టర్ విజయ ప్రసాద్ మళ్ళ

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## 57 పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలకు నేడు తుదిగడువు

భీమునిపట్నం : భీమిలి మండలం లో ప్రాదేశిక నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన 57 పోలింగ్ కేంద్రాలపై ఏటువంటి అభ్యంతరాలున్నా ఈనెల 21లోగా తెలియజేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటరమణ తెలిపారు మండల పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 21 పంచాయతీల్లో మొత్తం 52 426 మంది ఓటర్లు ఉన్నారని మొత్తం 17 ప్రా దేశిక నియోజక వర్గాలకు 57 పోలింగ్ స్టేషన్ ల లో ఒకొక్క పి ఎస్ కు 920 మంది ఓట ర్లున్నట్లుగా ఏర్పాటు చేశామన్నారు. వీటిపై అభ్యంతరాలుంటే ఈనెల 21లోగా తిరిగి చేయాలన్నారు ఈ సమావేశంలో వైసిపి నాయకులు వేర్ ఇస్ అప్పలకొండ రెడ్డి కోడి గోడ రమణ దంపతులు నాగమణి టిడిపి మండల అధ్యక్షుడు డి ఎన్. రాజు సిపిఐ విశాఖ నగర కార్యవర్గ సభ్యులు అల్లు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డాక్టర్ ఖాదర్‌వలీచే సిరిధాన్యాలపై అవగాహనా సదస్సు



విజయనగరం : జట్టు ట్రస్ట్ నిర్వహణలో రైతునేస్తం ఫౌండేషన్ సహకారంతో ప్రముఖ శాస్త్రవేత్త, ఆరోగ్య, ఆహార నిపుణులు డాక్టర్ ఖాదర్ వలీచే సిరిధాన్యాలపై అవగాహనా సదస్సును గురజాడ స్మారక కేంద్ర గ్రంథాలయంలో 21వ తేదీ ఆదివారంఉదయం 10 గంటలకు ఏర్పాటు చేయనున్నామని జట్టు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు అన్నారు.అమర్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సుకు సంబంధించిన ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ సిరిధాన్యాలు, కషాయాలు, కట్టెగానుగ నూనెలు, తాటిబెల్లం వంటి దేశీయ ఆహార పదార్థాలగురించి, డయాబెటిస్, బీపీ, థైరాయిడ్, కీళ్లనొప్పులు, రక్తహీనత తదితర వ్యాధులను గురించి అవగాహన కల్పిస్తారు.

## 26 నుంచి గీతంలో ప్రాంతీయ మూట్‌కోర్టు పోటీలు

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలలో జూలై 26వ తేదీ నుంచి ప్రాంతీయ మూట్ కోర్టు పోటీలను నిర్వహిస్తున్నట్లు డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు తెలిపారు. గీతం మూట్ మరియు అడ్వకసీ కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీనుంచి 28వ తేదీ వరకు ఈ పోటీలను ప్రముఖ న్యాయ నిపుణల పర్యావేక్షణలో నిర్వహిస్తామన్నారు. ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలనుంచి దాదాపు 15 న్యాయకళాశాలల జట్లు ఈ పోటీలకు హజరవుతున్నాయని తెలపారు. న్యాయ వృత్తిలో పాటించాల్సిన మెలకవులపై విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవాన్ని అందించడంతో పాటు, వాదోపవాదాలపై న్యాయస్థానంలో వృత్తి నైపుణ్యాన్ని పెంచటానికి ఈ మూట్ కోర్టు పోటీలను నిర్వహిస్తున్నామని డైరక్టర్ తెలిపారు. ఆసక్తి గల న్యాయ కళాశాలలు ఈ పోటీలో పాల్గొనటానికి ఈ నెల 26వ తేదీలోగా గీతం స్కూల్ ఆఫ్ లా మూట్ కోర్టు పోటీల నిర్వాహక కమిటిని సంప్రదించాల్సిందిగా సూచించారు.

## 120 మందికి గ్రామ వలంటీర్ల ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపిడిఒ డేవిడ్‌రాజు

గొలుగొండ : శనివారం పాకలపాడు, గుండుపాల పంచాయతీ లకు చెందిన అభ్యర్థులకు గ్రామ వలంటీర్ల ఇంటర్వ్యూలకు నిర్వహించారు. ఈ పంచాయతీల నుంచి 120 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 89 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మిగిలిన 31 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూలను ఎంపిడిఒ డేవిడ్‌రాజు, తహ శీల్దార్ కె.వెంకటేశ్వరరావు, కేడిపేట హైస్కూల్ హెచ్‌ఎం ఆకుల కుమారి ఒక టీం గానూ, ఇఒపిఆర్‌డి ఎస్. ప్రభాకర్, జోగంపేట హైస్కూల్ హెచ్‌ఎం మూర్తి మరో టీమ్‌గా ఏర్పడి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్, వ్యవసాయ శాఖ ఎఇఒ సురేష్, పంచాయతీ కార్యదర్శులు రఘురాం పాటుగా పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అనిల్ నీరుకొండ వారు ఉచితంగా మెడికల్ దంత వైద్యశిబిరం



భీమునిపట్నం : భీమిలీ డివిజన్ మత్స్యకారుల గ్రామం అయిన ఎగువపేట లో శ్రీ నూకాలమ్మ అమ్మవారి వేదిక వద్ద దంత వైద్య శిబిరం సంగివలసలో ఉన్న అనిల్ నీరుకొండ దంత వైద్యశాల వారి సహకారంతో ఎగువపేట గ్రామాభివృద్ధి సేవా సంఘం వారి సమక్షంలో డాక్టర్ కే. శ్రీనివాసరావు గారి అధ్వ ర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు సుమారుగా 100 మంది ఈ శిబిరం ద్వారా సేవలు పొందారు. వీరందరికీ ఉచితంగా మెడికల్ చెకప్‌తో పాటు, ఉచితంగా మందులు అందజేసారు. మేజర్ సమస్య ఉన్నట్లయితే సంగివలసలో ఉన్న ఎన్. ఆర్.ఐ. అనిల్ నీరుకొండ దంత వైద్య కళా శాలకి రీఫెర్ చేయడమైనది. అక్కడ కూడా ఎటువంటి ట్రీట్‌మెంట్ అయినా ఉచితంగా చేస్తామని డాక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ మా ఎగువపేట గ్రామంలో దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు అనిల్ నీరుకొండ ఆసుపత్రి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. మాలాంటి గ్రామాల్లో ఇలాంటి శిబిరాలు చాలావరకు ఉపయోగ పడతాయని చెప్పారు. ప్రతీరోజు వేటకు వెళ్లడం, మహిళలు అందరూ మార్కెట్ లో చేపలు అమ్మడంతో రోజు బిజీగా ఉంటారని. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ కుటుంబ బాధ్యతలు పెరగడంతో ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టకుండా నిర్లక్ష్యం చేసి, ప్రాణం మీదకు తెచ్చుకునే రోజులు ఎన్నో చూశామని, ఇలాంటి సమయంలో ఈవిధమైన శిబిరాలు ద్వారా మా మత్స్యకారుల యొక్క ఆరోగ్యం ని కుదుట పర్చుకొనే అవకాశం ఉందని గంటా నూకరాజు తెలియజేశారు.

ఎన్.ఆర్.ఐ. ఆసుపత్రి వారియొక్క సేవలను అందరూ వినియోగించుకోవాలని గ్రామాభి వృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా నూకరాజు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి సేవాసంఘం ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు, కోశాధికారి వాసుపల్లి కొండబాబు, అల్లిపిల్లి అశోక్ తో పాటు ఎన్. ఆర్.ఐ. సిబ్బంది డి. మంజూష, పి.ప్రసన్న, ఎ. అరుణ పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యల పరిష్కారం ఏఐటియుసితోనే సాధ్యం

### అంగన్వాడీ అసోసియేషన్ రాష్ట్ర నాయకురాలు అనురాధ



ఎస్.కోట : అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం ఏఐటియుసితోనే సాధ్యమని అంగన్వాడీ అసోసియేషన్ రాష్ట్ర సమితి సభ్యులు కె.అనురాధ అన్నారు. శనివారం స్థానిక సుబ్బి రామిరెడ్డి కళ్యాణ మండపంలో అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ అసోసియేషన్(ఏఐటియుసి అనుంబ సంఘాల) జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ పెంచాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలనే ప్రధాన ఎజెండాతో త్వరలో ముఖ్యమంత్రి వద్ద రాష్ట్ర నాయకత్వం వెళుతుందన్నారు. బీమా వర్తింపజేస్తూ కేంద్రాల్లో మౌలిక వసతుల బలో పేతానికి జిల్లా అధికారులు దృష్టిసారించా లన్నారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్య దర్శి కృష్ణంరాజు, ఉపాధ్యక్షులు కామేశ్వరరావులు మాట్లాడుతూ జిల్లా అంగన్వాడీ అసోసియేషన్ తొలి మెట్టు ఎస్.కోటలో ప్రారంభం కావడం శుభపరిణామమన్నారు. సంఘానికి అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. అనుమతులు లేకుండా నర్సరీ, ఎల్‌కేజి, యుకేజి నడుపుతున్న ప్రైవేటు విద్యాసంస్థల మూసివేతకు పోరాడాలని పిలుపునిచ్చారు. విశాఖజిల్లా సంఘ అధ్యక్షులు ఎం.అప్పలరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మహిళా సమాఖ్య నాయకురాలు షేక్ బీబీ, కుమారి, పలువురు కార్యకర్తలు, ఆయాలు హాజ రయ్యారు. అనంతరం ప్రధమ విజయనగరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ప్రజ లందరూ ఆమోదం తెలిపారు.

**నూతన కమిటీ:** విజయనగరం జిల్లా అంగన్వాడీ అసోసియేషన్ (ఏఐటియుసి) అధ్యక్షులుగా మాణి క్యం, కార్య దర్శిగా సుశీల, వర్కింగ్ ప్రెసి డెంట్‌గా మంజుల, ఉపాధ్యక్షులు, సహాయ కార్య దర్శులుగా సరోజిని, లక్ష్మి, కోశాధికారిగా రమణి లను ఎన్ను కున్నట్లు ఆమె తెలిపారు.

## సీఎం సహాయనిధి నుంచి లక్ష రూపాయలు ఎల్‌వోసి అందజేసిన కె.కె.రాజు



విశాఖ సిటీ : 33 వార్డ్ నందగిరి నగర్ చెందిన కనిగిరి రామకృష్ణ అనే వ్యక్తి క్యాన్సర్ ట్రీట్మెంట్ తో బాధపడుతున్న వ్యక్తి సీఎం సహాయనిధి నుంచి సహకారం అందించాల్సిందిగా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ను గతంలో ఆశ్రయించారు. ఈ విషయంపై తక్షణమే స్పందించి ముఖ్య మంత్రి కార్యాలయం కు మాట్లాడి సీఎం సహాయనిధి లక్ష రూపాయలు మంజూరయ్యేలా చేశారు.

ఈఎల్‌ఓసిను కె కె రాజు శనివారం బాధితుని అందజేశారు. ఈ కార్యక్రమంలో బాణాల శ్రీను, కటుమురి సతీష్ ,పైడి రత్నాకర్, గంగమహేష్, సుకుమార్, కె సుశీల తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల సంఘం నాయకుడు స్వర్గీయ మంత్రి సత్యారావుకు ఘన నివాళులు



గాజువాక: ఉక్కు నిర్వాసితుల సంఘం ప్రధాన కార్యదర్శి స్వర్గీయ మంత్రి సత్యారావు 8వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం నడుపూరు గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి పాల్గొని సత్యారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు నిర్వాసితుల సమస్యలకోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. నిర్వాసితులకు అండగా ఉండి అనేక సమస్యలు పరిష్కరించారని వారి అడుగు జాడలలో ఉక్కు నిర్వాసిత నాయకులు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ గురుమూర్తి, గొందేశి మహేశ్వర రెడ్డి, గొందేశి సత్యారావు, మంత్రి శంకరనారాయణ, జెర్రిపోతుల ముత్యాలు, మంత్రిగోపి తాటి కొండ జగదీష్, అప్పలరాజు, కాశీ, జి.రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొళాయిలు ద్వారా రోజు విడిచి రోజు త్రాగునీటి సరఫరా

### ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం : విజయనగరం పట్టణంలో త్రాగునీటి ఇబ్బందులు తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా 15 రోజుల్లో కొళాయిలు ద్వారా రోజు విడిచి రోజు త్రాగునీటి సరఫరా చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. శనివారం కార్పొరేషన్ సమావేశ మందిరంలో కార్పొరేషన్ ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులతో త్రాగునీటి సమస్యపై ఎమ్మెల్యే కోలగట్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్టు పూర్తయితే విజయనగరం పట్టణ త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్టు పూర్తవడానికి రెండు మూడు సంవత్సరాల సమయం పడుతుందని, అప్పటి వరకు ప్రత్యామ్నాయ మార్గాలు ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అలాగే 200 రూపాయల కొళాయి కనెక్షన్లకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విజయనగరం నియోజకవర్గంలో పనిచేసే ఎమ్మెల్యేగా తాను, మంచి అధికారులు అందుబాటులో ఉన్నామని, ఇకపై తమ బ్రాండ్ పరిపాలన మొదలవుతుందన్నారు. విజయనగరం పట్టణాభివృద్ధికి మంత్రి బొత్స సంకల్పంతో పనిచేస్తున్నారన్నారు. పారదర్శకంగా పరిపాలన అందిస్తామన్నారు. సంక్షేమ పథకాలు గురించి ఎవరికీ ఎలాంటి తాయిలాలు ఇవ్వవలసిన అవసరం లేదని ప్రజలకు స్పష్టం చేశారు. తమ పార్టీ నేతలు అవినీతి చేసినా సహించేది లేదని, వారిపై కూడా కేసులు పెడతామన్నారు. అవినీతి రహిత పాలనే ధ్యేయంగా అందరూ పనిచేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారన్నారు. ఆయన బాటలోనే విజయనగరం నియోజకవర్గంలో తామంతా నడుచుకుంటామన్నారు. పట్టణంలో రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేస్తామన్నారు. పైడితల్లి అమ్మవారి పండగనాటికి అంబటి సత్రం రోడ్డు విస్తరణ పూర్తి చేస్తామన్నారు. పట్టణంలో వార్డు వాలంటీర్ల ఎంపిక పారదర్శకంగా జరుగుతోందన్నారు. ఎవరూ దళారులను నమ్మి మోసపోవద్దని అభ్యర్థులకు సూచించారు. ఇటీవల జిల్లాలో బదిలీల ప్రక్రియను ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించామన్నారు. తమ పరిపాలనకు ఇదే నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో బెల్టుషాపులను నియంత్రించామన్నారు. ఇసుక దోపిడీని అరికట్టడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళికతో కొత్త పాలసీని తీసుకువస్తుందన్నారు.

WANTED
LIBRARIAN
(Qualification : B.L.I.Sc / M.L.I.Sc)
Computer Operator
(Qualification : Any Degree)
SREE KASYAP
DEGREE COLLEGE
Ram talkies Jn. Visakhapatnam
Ph. 89786 00610
98664 01010


## పంచాయతీ కార్యదర్శుల బదిలీలు



అనంతగిరి: మండలంలోని ఐదు గ్రామ పంచాయతీ లో కార్యదర్శులు మైదాన ప్రాంతంనకు బదిలీ అయ్యారని అనంతగిరి మండల పరిషత్‌ఎం అభివృద్ధి అధికారి ఏవివి కుమార్ విలేకరులకు తెలిపారు, వివరాలు ఇలా ఉన్నాయి. సి .హెచ్ ప్రసాదరావు , కాశీపట్నం పి ,శివప్రసాద్ రొంపల్లి పి , తిరుమలదేవి ఎన్ ఆర్ పురం ,జె ,నగేష్ ,పెద్దబిడ్డ ఎ, దుర్గాప్రసాద్, భీంపోలు పంచా యతీల కార్యదర్శులకు మైదాన ప్రాంతంనకు బదిలీలు కాగా హుకుం పేట మండలం నుండి వై , రామ స్వామి అనంతగిరి మండలం కాశీపట్నం గ్రామ కార్యదర్శిగా నియమితులయ్యారు అని వారు తెలిపారు.

## మండలంలో పలు గ్రామాలలో ప్రభలుతున్న డయేరియా

### - వాంతులు, విరేచనాలతో పలువురుకు అస్వస్థత - చోడవరం సి. హెచ్.సిలో వైద్య సేవలు పొందుతున్న రోగులు



చోడవరం సి. హెచ్.సిలో డయేరియాతో బాధపడుతున్న చిన్నారిని పరీక్షిస్తున్న గైనకాలజిస్ట్ డాక్టర్ టి.సత్యశ్రవంతి

చోడవరం-మండలంలోని పలు గ్రామాలలో డయేరియా వ్యాపించి వాంతులు విరేచనాలతో పలువురు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. వాతావరణ మార్పులతో పాటు కలుషిత నీరు తాగడం, గ్రామాలలో అపారిశుధ్యం డయేరియా వ్యాప్తికి కారణమవుతున్నాయి. మండలంలో శనివారం ఒక్కరోజే డయేరియాతో బాధపడుతూ పలు వురు సి. హెచ్.సిలో చేరి వైద్యం చేయించుకోవడం పరిస్థితి అద్దం పడుతుంది. చోడవరం పట్టణంలో ద్వారాకానగర్‌కు చెందిన ఎస్.వివేక్ వాంతులు, విరేచనాలతో ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకోగా, చోడవరం పంచాయతీ శివారు రేవళ్ళు గ్రామంలో తండ్రి, కూతుళ్ళు సిరిపురపు ఆదినారాయణ, జయశ్రీ శుక్రవారం రాత్రి నుంచి డయేరియాతో తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరారు. అలాగే నర్సయ్యపేట గ్రామానికి చెందిన ముమ్మన రాజులమ్మ, మైచర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మిశెట్టి సత్యారావు, చీడికాడ మండలం చుక్కపల్లి కష్ర్రగ్రామానికి చెందిన సిరసపల్లి వెంకయ్యమ్మ వాంతులు, విరేచనాలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరి వైద్యం పొందుతుంది. అధికారులు అప్రమత్తమై గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుపరచడంతో పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

**డయేరియాపై అప్రమత్తంగా ఉండండి** : వాతావరణంలో మార్పులు, కలుషితనీరు వలన వ్యాపించే డయేరియా పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చోడవరం సి.హెచ్.సి.గైనకాలజిస్ట్ డాక్టర్ టి.సత్య శ్రవంతి తెలిపారు. డయేరియాతో ఆసుపత్రిలో చేరిన వారికి ఆమె వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలుషిత నీరు, నిలువ ఉన్న ఆహార పదార్థాలు, పరిసరాలలో అపరిశుభ్రత తదితర కారణాల వలన డయేరియా వ్యాపిస్తుందన్నారు. దీని వలన వాంతులు, విరేచనాలు అయి డీహైడ్రేషన్‌కు లోనవడం, కొందరిలో జ్వరం రావడం జరుగుతుందన్నారు. ఇలాంటి సమయంలో జాప్యం చేయకుండా వెంటనే వైద్యం పొందాలని, అవసరమైతే రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## - ప్రిన్సిపాల్స్ నేతృత్వంలో కమిటీల ఏర్పాటు - వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : విద్యార్థులకు నాణ్యమైన, రుచికనమైన భోజనం అందించే దిశగా చర్యలు చేపట్టాలని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆదేశించారు. హాస్టల్ భోజనంపై తన దృష్టికి వచ్చిన సమస్యపై ఆయన తక్షణం స్పందించారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.భైరాగి రెడ్డితో మాట్లాడి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రిన్సిపాల్స్‌తో తక్షణం సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ చైర్మన్‌గా ఏర్పాటు చేసిన కమిటీలు ప్రతీ మూడు రోజులకు ఒక పర్యాయం హాస్టల్స్‌ను సందర్శించాలన్నారు. హాస్టల్‌లో అందించే భోజనం రుచిచూడాలని ఆదేశించారు. హాస్టల్ చీఫ్ వార్డెన్‌లు, వార్డెన్‌లు రెండు రోజులకు ఒక సారి హాస్టల్‌కు వెళ్లి భోజనం రుచి, నాణ్యత చూడాలన్నారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతలో రాజీ పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు మెస్‌లో, హాస్టల్‌లో ఎటువంటి అసౌకర్యం కలగ కుండా చూడాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించిన విధంగా జిల్లా అధికారులు సైతం సంక్షేమ హాస్టల్స్‌లో బసచేయడం, భోజనం చేయడం జరుగుతోందని, వర్సిటీలో సైతం ఇదే విధానం అమలు చేస్తామన్నారు. విద్యార్థులు సమస్యతో మన వద్దకు రాకుండా ముందుగానే వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే ప్రయత్నం జరగాలన్నారు.

వర్సిటీ సైన్స్ కళాశాల మెస్‌లో శనివారం ఉదయం టిఫిన్ తయారీలో అలక్ష్యం వహించిన సిబ్బందిపై తక్షణం క్రమశిక్షణ చర్యలు తీసుకుని, తనకు తెలియజేయాలని ఆదేశించారు.

# జగదీష్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలి



అనకాపల్లి : శాసన మండలి సభ్యులు బుద్ద నాగజగదీష్ జన్మదిన వేడుకలు ఈనెల 26 న ఘనంగా నిర్వహించనున్నట్లు పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్య క్షులు డాక్టర్ కాండ్రేగుల నారాయణరావు విజ్ఞప్తి చేసారు. పట్టణంలోని పూడిమడక రోడ్‌లో ఉన్న కళ్యాణి నర్సింగ్ హమ్ మేడపై ఉన్న టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అధ్యక్షులు నారాచంద్ర బాబునాయుడు సీనియర్ పార్టీ కార్యకర్తగా ఉన్న బుద్ద నాగజగదీశ్వరరావును గుర్తించి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం హర్షనీయమన్నారు. దీంతో ఆయనకు పుట్టిన రోజు అయిన 26న తెలుగుదేశంపార్టీ ఆద్వ ర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహిం చడం జరుగుతుందన్నారు. 26 ఉదయం 10 గంటలకు మళ్ల జగన్నాధం కళ్యాణ మండపంలో ఈ వేడుకలు నిర్వహిసా మన్నారు. ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అరాచకాలకు ప్రజలను వేదింపులను గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. వీటిని ఆపి అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈసమావేశంలో టీడీపీ నాయకులు కొణతాల వెంకటరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, కొణతాల శ్రీనివాసరావు, బిఎస్ఎంకే జోగినాయుడు పచ్చికూర రాము, కడిమిశెట్టి నర్సింగరావు సిరసపల్లి సన్యాశిరావు, ధనాల విష్ణుచౌదరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్నవరం రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



అన్నవరం.... తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం శనివారం రోటరీ క్లబ్ శ్రీనివాస లాడ్జి నందు రోటరీ క్లబ్ 3020 గవర్నర్ వీరభద్రా రెడ్డి అధ్యక్షతన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారము చేసారు.ఈ 2019-2020 వ సంవత్సరం నూతన ప్రెసిడెంట్ గా దాసరి.శ్రీను,సెక్రటరీ గా ఆర్.యస్.భాస్కరరావు,కోశాధికారి గా ద్విభాస్యం.రమణమూర్తి ప్రమాణ స్వీకారము చేసారు.ఈ సందర్భంగా 2018-2019వ సంవత్సరం అధ్యక్షులు అయినటువంటి రవి మాష్టారు మాట్లాడుతూ అన్నవరం రోటరీ క్లబ్ గత నాలుగు సంవత్సరములుగా చేసినటువంటి కార్యక్రమాలు అనగా సంక్రాంతి సంబరాలు, రోటరీ బస్సు షెల్డర్,మెడికల్ క్యాంపస్ లు,హ్యాపీ స్కూల్ పేరున పాఠశాలలకు బెంచీలు పంపిణీ తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శిలు మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రోటరీ క్లబ్ మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు దూసుకు పోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా స్దానిక ఎస్సై మురళీమోహన్,తుని రోటరీ క్లబ్ సభ్యులు, అన్నవరం రోటరీ క్లబ్ సభ్యులు వీర్ల.సూరిబాబు, సరమర్ల.మధుబాబు, గంటసాల.వెంకట్ ,ప్రసాద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆరోగ్య శిబిరం

విజయనగరం : జిల్లా అధికారుల ఆరోగ్య సంరక్షణ చర్యలో భాగంగా ఆదివారం ఉదయం కలక్టరేట్‌లో ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ తెలిపారు. ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొనే ఈ శిబిరానికి అందరూ వచ్చి ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని మహిళా ఉద్యోగులకు ప్రత్యేక వైద్య నిపుణులు వస్తున్నారని తెలిపారు.

## జివియంసి అన్ని జోన్లలో

# విస్కృతంగా సర్వయిలెన్స్

- అన్ని జోన్లలో ప్రజారోగ్య - మలేరియా విభాగాలు సర్వయిలెన్స్
-6 మెగా ఫాగింగ్, 40 మినీ ఫాగింగ్ నిర్వహణ
- 21 మొబైల్ మలేరియా, డెంగ్యూ సంచార వాహనాలు
- సీజనల్ వ్యాధులపై గృహ సందర్శనం, చికిత్స
- 100 మంది సిబ్బంది కాల్వలులో దోమల నివారణకు పిచికారి
- ఆటో మైక్ ద్వారా మలేరియా, డెంగ్యూ జ్వరాలపై ప్రచారం
- 7329 కరపత్రాలు గృహాలకు పంపిణీ - కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం :- జివియంసి అన్ని జోన్లు, భీమిలి, అనకాపల్లిలలో డెంగ్యూ, మలేరియా వ్యాధులపై అవగాహన, నివారణపై విస్కృతంగా సర్వయిలెన్స్ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ డా.జి.సృజన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని జోన్లలో ప్రజారోగ్యం- మలేరియా విభాగాలు సర్వయిలెన్స్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. 6 మెగా ఫాగింగ్, 40 మినీ ఫాగింగ్ యంత్రాలతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.21 మొబైల్ మలేరియా, డెంగ్యూ సంచార వాహనాలు సీజనల్ వ్యాధులపై గృహ సందర్శనము ద్వార చికిత్స అందజేస్తున్నట్లు వెల్లడించారు. 100 మంది సిబ్బంది కాల్వలలో దోమల నివారణకు మందును పిచికారి చేస్తున్నట్లు వివరించారు. ఆటో మైక్‌ల ద్వారా మలేరియా, డెంగ్యూ జ్వరాలపై ప్రచారం నిర్వహిస్తున్నారని, 7329 కరపత్రాలు పంపిణి చేసినట్లు పేర్కొన్నారు.

జివియంసి జోన్-1 పరిధి 6వ వార్డు స్వర్ణభారతినగర్, పెద్ద రుషికొండ, యస్.సి కాలనీ చాకలి గెడ్డ, విశాలక్షినగర్, బివికె స్కూల్ ఏరియా, బ్యాంకు ఏరియా, రామాలయం, రైతుబజార్ ఏరియా, జోన్-2, 12, 13, 14 పరిధిలో జివియంసి ప్రైమరీ స్కూల్ ఏరియా, రాజెంద్రనగర్ సీతమ్మ పేట, దుర్గాగణపతి టెంపుల్ శాంతిపురం, కిన్నెర మెస్‌రోడ్, జోన్-3 పరిధిలో 22వ వార్డు దిగువ రెల్లివీధి, జివియంసి స్కూల్ ఏరియా, కొత్త రెల్లివీధి, జబ్బరతోట, పెయిన్‌దోరపేట ఏరియా, జోన్-4 పరిధిలో 44వ వార్డు గెడ్డవీధి, జ్ఞానాపురం, జోన్-5 పరిధిలో 60,64 హైస్కూల్‌రోడ్, బొజ్జన్న కొండ, చిట్టినాయుడు కాలనీ, ఓల్డ్ గాజువాక మెయిన్‌రోడ్, జోన్-6 66,72 పరిధిలో కొత్త పాలెం, కృష్ణనగరం సంజీవనిపాలెం అనకాపల్లి పరిధిలో చాకలిపేట, సంతబయలు, కోటవీధి, అగ్గిమర్రిచెట్టు, కొణతాలవారి వీధి ఏరియాలలో భీమిలి పరిధిలో సమ్మెడిపేట కాలనీ, తోటవీధి, మేదరవారి వీధి ఏరియా కాల్వలలో దోమల నివారణ కొరకు గెడ్డలు, పెద్దకాలువలులలో ఫాగింగ్ చేయడము జరిగినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు ఆట వస్తువులు పంపిణీ చేసిన స్వంతన స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు



నడిమి వలస పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు ఆట వస్తువులు పంపిణీ చేసిన స్వంతన స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు

అనంతగిరి : మండలంలోని కొండిబ పంచాయితీ నడిమి వలస గ్రామంలో గల ప్రాథమిక పాఠ శాల విద్యార్థులకు స్వంతన స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో శ్యామ్ మూర్తి, విజయ్‌కుమార్, శ్యామ్ అశోక్‌ల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు. పుస్తకాలు, పెన్నులు, పుస్తకాలు పెట్టుకునే బ్యాగులు, క్యారమ్స్ బోర్డు,షటిల్ బ్యాట్, స్కిప్పింగ్ త్రాడు, రింగ్స్ క్రికెట్ బ్యాట్. పెన్నులు, కలర్ పెన్సిల్స్, చదరంగం బోర్డ్ మొదలగు అనగా 10 రకాల సామాగ్రిని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు నరాజి మల్లేశ్వర రావు, మరియు టీ సాల్మన్ రాజు సమక్షంలో విద్యార్థు లకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మధ్యా హ్నం భోజన పథక నిర్వాహకురాలు కే రత్నమ్మ, సుబ్బమ్మ, మరియు గంగరాజు, దేవుడు, సుబ్బా రావు, మరి కొంతమంది పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# గ్రామ పెద్ద బోగవిల్లి అప్పారావుకు ఘన సన్మానం



సింథియా: పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం నగరాల వీధికి చెందిన గ్రామ పెద్ద బోగవిల్లి అప్పారావును స్థాని కులు, నగర సామాజిక వర్గానికి చెందిన పెద్దలు ఘనంగా సత్కరించారు. శాలువ కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికనిచ్చి ఘనంగా సన్మా నించారు. శనివారం మల్కాపురం నగరాల వీధి సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు పాల్గొని ఆయన సేవలను కొని యాడారు. ప్రధానంగా మల్కాపురంలోని అనేక కులాలవారికి ఎన్నో ఏళ్ళనుంచి గ్రామానికి మార్గ నిర్దేశకం చేస్తూ అనేక ఉత్సవాలు, పండగలు, పలు సామాజిక కార్యక్రమాలలో సూచనలు, సలహాలిచ్చి గ్రామానికి వెన్నుదన్నుగా నిలుస్తూ అందరికి పెద్దదిక్కుగా ఉంటున్నారని కొనియాడారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న తగు చూచనలు ఇచ్చి, వారికి సహాయ సహారాన్ని అందిస్తున్నారని కొనియాడారు. ఆయనకు ఆ భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించి, ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్ళు జీవిం చాలని పలువురు ఆ భగవంతున్ని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో ములంపాక అప్పారావు, మరుపిల్లి నూకరాజు, మజ్జివెంకటరావు, బోగవిల్లిరాంబాబు, సింగుపల్లి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి నవరత్నాలు దోహదం

## - రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖమాత్యులు యం.శ్రీనివాసరావు



విశాఖపట్నం :-రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి నవరత్నాలు దోహదపడతాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యుజన సర్వీసులశాఖమాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గం జోన్-1 కు చెందిన రెండవవార్డు ఆరిలోవలో పాదుపు సంఘాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీల కతీతంగా అందరి సంక్షేమానికి పాటుపడటం లక్ష్యంగా పేర్కొన్నారు. పేదలకు మేలు కల్గించి వారి ముఖాలలో చిరునవ్వులు లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. మహిళా సంక్షేమం, స్వావలంబన లక్ష్యంగా అమ్మఒడి పథకానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. పిల్లలు విద్యావంతులు కావడానికి అమ్మఒడి పథకం ఉపకరిస్తుందని, జనవరి 26 నుండి అమలు చేసి వారి తల్లుల ఖాతాల్లో జమచేస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా విలేజ్ వాలంటీర్లు - వార్డు వాలంటీర్ల ఎంపికలు జరుగుతున్నాయని ప్రజలకు సహాయకారులుగా వాలంటీర్లు (ప్రజా మిత్ర) లు దోహదపడతారని అభిప్రాయపడ్డారు. తూర్పు నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోంటున్నట్లు వివరించారు. ముడసర్లోవ ప్రజల త్రాగునీటి సమస్యను నెలరోజుల్లో పరిష్కరించాలని అదనపు కమిషనర్(ప్రాజెక్టులు) ఆర్.సోమన్నారాయణను ఆదేశించారు. గౌరవ అతిధి వి.యం.ఆర్.డి.ఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖనగర అభివృద్ధికి కార్యాచరణ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షతవహించిన అక్కరమాని విజయనిర్మల వార్డులు, నియోజకవర్గ సమస్యలను వివరించారు. నగర వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు శ్రీనివాస్ ప్రసంగించారు. తొలుత ముడసర్లోవ రిజర్వాయర్‌ను, తోటగరువు ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఆరిలోవను అందాల లోవగా తీర్చి దిద్దుతామని, తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జూనియర్ కళాశాలగా రూపొందిస్తామని పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి నిర్వహించిన ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి కార్యక్రమాలు అతనిని చిరస్మరణీయున్ని చేసినట్లు అభిప్రాయపడ్డారు. జనార్దన్ బృందం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకొన్నాయి. కార్యక్రమంలో వెంకట్రావు, బెహరాభాస్కరరావు, వార్డు అధ్యక్షులు శ్రీనివాస్, వై.యస్.ఆర్.సి,పి నాయకులు, అదనపు కమిషనర్ (ప్రాజెక్టులు) ఆర్.సోమన్నారాయణ, జోనల్ కమిషనర్ దుర్గాప్రసాద్, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్.జయరాం తదితరులు పాల్గోన్నారు.



# కాపు కార్పోరేషన్‌కు నిధులు పట్ల హర్షం



అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం కాపు కార్పోరేషన్‌కు నిధులు మంజూరు చేయడం పట్ల కాపు సంఘం నాయకులు అనకాపల్లి మాజీ జెడ్పీటీసీ పోల్నాటి అప్పారావు హర్షం ప్రకటిం చారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వం కాపు కార్పోరేషన్‌కు రెండు వేల కోట్లు నిధులు మంజూరు చేయడం అభినంద నీయమన్నారు. జిల్లా వైఎస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాధ్ జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావులు కార్పోరేషన్‌కు నిధులు మంజూరు చేయడంలో చూపిన కృషి అభినందనీయమన్నారు. భవిష్యత్‌లోకూడా కార్పోరేషన్ ద్వారా కాపులకు పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేడు డాక్టర్ ఖాదర్‌వలీచే సిరిధాన్యాలపై అవగాహనా సదస్సు

విజయనగరం : జట్టు ట్రస్ట్ నిర్వహణలో రైతునేస్తం ఫౌండేషన్ సహకారంతో ప్రముఖ శాస్త్రవేత్త, ఆరోగ్య, ఆహార నిపుణులు డాక్టర్ ఖాదర్ వలీచే సిరిధాన్యాలపై అవగాహనా సదస్సును గురజాడ స్మారక కేంద్ర గ్రంథాలయంలో 21వ తేదీ ఆదివారంఉదయం 10 గంటలకు ఏర్పాటు చేయనున్నామని జట్టు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు అన్నారు. శనివారం ఉదయం అమర్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సుకు సంబంధించిన ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లా డుతూ సిరిధాన్యాలు, కషాయాలు, కట్టెగానుగ నూనెలు, తాటిబెల్లం వంటి దేశీయ ఆహార పదార్ధాలగురించి, డయాబెటిస్, బీపీ, థైరాయిడ్, కీళ్లనొప్పులు, రక్తహీనత తదితర వ్యాధులను దేశీ ఆహారంతో జయించే పద్ధతులను గురించి అవగాహన కల్పిస్తారని, ఈ సదస్సును అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గురుప్రసాద్, కె.గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న అన్నప్రసాదానికి లక్ష విరాళం



సింహాచలం: సింహాద్రి నాధుని ఆలయంలో జరిగే శాశ్వత నిత్య అన్నప్రసాదం పథకానికి హైదరాబాదు ప్రాంతానికి చెందిన గోగినేని ప్రసాద్ దంపతులు లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ ఇన్స్పెక్టర్ సిరిపురపు కనకరాజు కు శనివారం అందజేశారు. విరాళ దాతకు ఆలయ సిబ్బంది స్వామి దర్శనం కల్పించి ప్రసాదాన్ని అందజేశారు అనంతరం విరాళం బాండ్ ను అందజేశారు.

# రజక సంఘం జిల్లా అధ్యక్షులుగా జాగారపు నియామకం



గాజువాక: సనత్‌నగర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ సామజిక కార్యకర్త, ప్రజా సమస్యల పోరాట యోదుడు, మహాత్మాగాంధీ మధర్‌తెరీస్సా స్వఛ్చంద సంస్థ వ్యావస్థాపకుడు జాగారపు శ్రీనివాసరావు రజకసంఘం జిల్లా అద్యక్షులుగా రజకసంఘం రాష్ట్ర కార్యవర్గం నియమించింది. ఈ మేరకు చాకిరేవు రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుళ్ళపూడి పార్ధశారధి ఉత్తర్వులను జారీ చేసారు. ఈ సంధర్బంగా శనివారం ఒక కార్యక్రమంలో జాగారపు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రజక కులస్తులు ఆర్ధిక, సామాజిక, విద్య, రాజకీయ రంగాలలో ఎంతో వెనుకబడి ఉన్నారని అన్నారు. జిల్లా రజక కులస్తులు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. అందరిని కలుపుకుంటూ ఐక్యంగా తమ సామాజిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేవిధంగా కృషిచేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో జిల్లా అద్యక్షులుగా నియమించిన రాష్ట్ర అద్యక్షులు గుళ్ళపూడి పార్ధసారధికి, ప్రధాన కార్యదర్శి మెట్టపల్లి మహేంద్రకి, అలాగే ఈ పదవి వచ్చేందుకు సహాయ సహకారాలందించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు, కృతజ్ఞతలను తెలిపారు.

## గన్నవరం గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

నాతవరం: సంఘటన్ పర్వ్ 2019 సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం నాతవరం మండలం గన్నవరం గ్రామంలో నిర్వహించారు. బిజెపి నాయకులు చింతకాయల నారాయణమూర్తి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల సభ్యత్వ ప్రముఖ్ ఎల్.విక్రమ్, సహ ప్రముఖ్ వానపల్లి భవానీ, రుషి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రధానమంత్రి ఉజ్వల యోజనా గ్యాస్, ప్రధానమంత్రి శ్రమధన్ యోజనా పెన్షన్ 3వేలు, కిసాన్ సమాన్ నిధి రైతు పెట్టుబడి నిధి రూ.6వేలు పొందాలని తెలిపారు. 8980808080 నెంబరుకు మిస్ట్ కాల్ ఇచ్చి బిజెపి కుటుంబ సభ్యులుగా చేరి దేశ ప్రగతికి తోడ్పడాలని తెలిపారు.

# పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు సమావేశం



భీమునిపట్నం: స్థానిక పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు సమావేశమై భీమిలి నియోజకవర్గంలో క్రైస్తవుల సమస్యలపై చర్చించుకున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఇటీవల పాస్టర్ ల కు గౌరవ వేతనం ప్రకటించడం బట్టి హర్షం వ్యక్తం చేశారు ఇటువంటి చారిత్రాత్మక మైన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని అభినందించారు. పరిచయస్తులు క్రైస్తవ సమాజానికి మంచి మిత్రులైన ముత్తం శెట్టి శ్రీనివాసరావు (అవంతి) మంత్రి పదవి స్వీకరించడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా అసోసియేషన్ పెద్దలు స్థానిక పాస్టర్స్‌అందరికీ ప్రభుత్వం గౌరవ వేతనం గురించి తెలుపుతూ తొందరపడి ఎవరికి మీ వివరములను ఇచ్చి మోసపోవద్దని హెచ్చరించారు. ఈ విషయంలో ప్రభుత్వం త్వరలో నియమ నిబంధనలు ప్రకటించే వరకు వేచి ఉండాలని సూచించారు. త్వరలో మంత్రి అవంతి నీ సన్మానిస్తూ ఆయన ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా 2015 సంవత్సరంలో ్రాబౌా తరుపున క్రైస్తవుల సమాధుల స్థలం కొరకు అప్పటి మంత్రి ని సంప్రదించగా వారు సానుకూలంగా స్పందించి ఉత్తర్వులు జారీ చేయాలని అధికారులకు తెలియజేశారు. కానీ కొంతమంది స్వలాభం కోసం అప్పటి అధికార పార్టీని అడ్డంపెట్టుకుని ్రాబౌా ఇచ్చిన ఉత్తర్వులను ప్రక్కన పెట్టి ఒక గుర్తింపు, సభ్యులు లేని అసోసియేషన్ కి జారీచేసిన ఉత్తర్వులను ఖండించారు. ఈ విషయంపై క్రైస్తవ నాయకులైన ఆలివర్ రాయి పెట్టిన ఆర్టిఏ కి ఎమ్మార్వో ఆఫీస్ వారిచ్చిన సమాచారం బట్టి తెలిసిందని . ఈ క్రైస్తవుల సమాధుల స్థలం ్రాబౌా కె చెందాలని మంత్రి అయినటువంటి ముత్తంశెట్టి శ్రీనివాస్ ని కలిసి న్యాయం చేయాలని కోరనున్నట్లు తీర్మానించారు. కొంతమంది స్వార్థపరులు తమ స్వలాభం కోసం ్రాబౌా సభ్యులు వారితో ఉన్నారని చెప్పుకుంటున్న విషయాన్ని ఖండించారు..

ఇదివరకు కమిటీ సభ్యులుగా వ్యవహరించిన వారు మరియు కొంతమంది సభ్యులు ్రాబౌా పేరు ను వాడుకుంటూ తమ ఉనికిని కొనసాగిస్తున్నారని తెలియగా అటువంటి వారిపై న్యాయబద్ధమైన చర్య లు తీసుకుంటామని తెలియజేసారు. PWA లీగల్ అడ్వైజర్ గా విశాఖపట్నంకు చెందిన ప్రముఖ న్యాయవాది ప్రభాకర్ రెడ్డి ని నియమించినట్లు తెలియజేశారు.

ఈ సమావేశంలో ప్రెసిడెంట్. రవి కుమార్ సెక్రెటరీ జాని, ట్రెజరర్ . చందు మోసెస్ , వైస్ ప్రెసిడెంట్ సుందర్ సింగ్ ్రాబౌా అడ్వైజర్స్ శ్యాంబాబు., తిమోతి (బాబి) కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలనకు ఫాగింగ్ ఆపరేషన్

భీమునిపట్నం: భీమిలి జోనల్ ఏరియాలోమలేరియా నిర్మూలన మరియు ఏంటి లార్వా ఆపరేషన్ కార్యక్రమం లో బాగంగా శనివారం భీమిలి డివిజన్ లో గల తోటవీధి, మంగళ వీధి, బ్రహ్మణ వీధి, తగరపువలస జోన్ పరిధిలో నమ్మివాని పేట కోలని, చిల్లపేట లలో భీమిలి జోనల్ కమీషనర్ సి హెచ్ గోవిందరావు, సూపర్ వైజర్ లు శ్రీనివాసరావు ,మెహబూబా జాన్ సానిటరీ ఇన్ స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు లు సదరు ప్రాంతంలో పర్యటించి ఫాగింగ్ చేయించారు.

## అవంతీ కళాశాలలో ఈనెల 18 నుంచి 20 వరకూ నైతిక హ్యాకింగ్ వర్క్ షాప్

భీమునిపట్నం: తగరపువలస అవంతీ ఇన్సిట్యూట్ అఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాలలో ఈనెల 18 నుంచి 20 వరకూ నైతిక హ్యాకింగ్ వర్క్ షాప్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ వి ఎన్ గణేష్ మాట్లాడుతూ ఇటువంటి తరగతులు అభ్యసించడం వలన విద్యార్థులకి అదనపు నైపుణ్యం పొందుతారని అలాగే అవిభాగపు అధిపతి హర్షం వ్యక్తం చేస్తూ ఇటువంటి విద్యార్ధులు అభ్యసించడం వలన రాబోయే రోజుల్లో ఉద్యోగం పొందడానికి ఉపయోగపడుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ వి ఎన్ గణేష్, డైరెక్టర్ హెచ్ ఆర్ డాక్టర్ ఎ చంద్రశేఖర్ కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి వై రమేష్ కుమార్ ల అద్వర్యంలో జరిగింది

# టోల్ ఫీజు వసూళ్ళకు రంగం సిద్ధం

### -22నుంచి ప్రారంభం కానున్న టోల్‌బాదుడు



గాజువాక: అగనంపూడి టోల్‌ప్లాజా పునం: ప్రారంభించేందుకు యాజమాన్యం సన్నాహాలు చేస్తుంది. ఈ నెల 22 నుంచి వాహనదారుల నుంచి టోల్‌ఫీజు వసూళ్ళకు రంగం చేసింది. గతంలో గాజువాక బార్ అసోషియోషన్ ఆధ్వర్యంలో హైకోర్టులో ప్రజాప్రయోజనాల వాజ్యం వేసింది. వాదనలను విన్న హైకోర్టు టల్‌ప్లాజా ఎత్తివేయాలంటూ హైకోర్టు తీర్పునివ్వగా దీనిని సవాల్ చేస్తూ టోల్‌ప్లాజా యాజమాన్యం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీంతో సుప్రీం కోర్టు స్టే విధించడంతో తిరిగి టోల్ ప్లాజా తెరుచుకోనున్నది. ఇందుకోసం శనివారం భారత జాతీయ రహదారుల సంస్థ విశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.హరికృష్ణ నోటిఫికేషన్ జారీ చేసారు. ఈ నోటీపికేషన్‌లో వివిధరకాల వాహనాలకు వసూళు ళ చేసే టోల్ ఫీజు వివరాలు పొందుపర్చారు. దీని ప్రకారం అగనంపూడి టోల్ ప్లాజా గుండా పోయే బారీ వాహనాలకు బారీ వడ్డింపు జరగన్నుది. 20కిమీమేర ఉన్న స్థానికులకు నెలవారీ ఫీజులో కొంత ఊరట నిచ్చిన మిగిలిన వాహనాలకు బారీ వడ్డన తప్పేటట్లు లేదు. ఇదీ ఇలా వుంటే స్థానికులు మాత్రం ఆందోళనను ఉదృతం చేసారు. జాతీయ రహదారిలో ఉండవలసి టోల్‌ప్లాజా లూప్‌లైన్‌లో ఉంచడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు. జీవీయంసీ పరిధిలో ఉన్న టోల్‌గేట్ వసూళ్ళ చెల్లవని, చట్టరీత్యా నేరమని పలు ప్రజాసంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రజాసంఘాలు, గాజువాక బార్ అసోయేషన్ ఆద్వర్యంలో సమస్యను పరిష్కరించేందుకు పోరాటాన్ని ఉదృతం చేస్తున్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఉపాధిహామీ పథకం సిబ్బందిని క్రమబద్దీకరించాలి

## చోడవరంలో జిల్లా స్థాయి సమావేశంలో జే.ఏ.సి, ఛైర్మన్ ఎస్.అప్పలరాజు



చోడవరం: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఉపాధిహామీ పథకం సిబ్బందిని క్రమబద్ధీకరించాలని మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జిల్లా జె.ఏ.సి.ఛైర్మన్ ఎన్. అప్పలరాజు అన్నారు. పట్టణంలోని శివాలయం వీధిలోని కళామందిర్ వద్ద శనివారం సాయంత్రం ఉపాధిహామీ పథకం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో ఉపాధిహామీ పథకం సిబ్బంది సమస్యలపై వైఎస్. జగన్మోహన్ రెడ్డి అత్యంత సానుకూలంగా స్పందిస్తూ బరోషా ఇవ్వడం జరిగింది. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉపాధిహామీ పథకం సిబ్బందిని రెగ్యులైజ్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా మాట్లాడటం ఎంతో ఊరటను కలిగించిందన్నారు. అనుకున్న మాట ప్రకారం అధికారం చేపట్టిన వెంటనే కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు తెలుసుకునేందుకు జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా గ్రీవెన్సు నిర్వహించడం యూనియన్ తరపున అభినందనలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా శుక్రవారం జరిగిన గ్రీవెన్సులో తమ సమస్యలు జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులకు నివేధించడం జరిగిందన్నారు. అయితే ఉపాధి హామీ పథకంపై కేంద్రప్రభుత్వం వైఖరి సిబ్బందిని ఆందోళనకు గురిచేస్తుందని, ఇకపై ఉపాధి హామీ పథకం శాశ్వత కొనసాగింపు ఉండదు అని కేంద్రగ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌పేర్కోనడం ఉపాధి సిబ్బందిని మరింత ఆందోళనకు గురిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పించుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. ఉపాధి హామీపథకం కొనసాగించలేని పక్షంలో ఉపాధి సిబ్బంది సీనియూరిటీ, విద్యార్హతను బట్టి గ్రామ సచివాలయాలలో భర్తీ చేస్తున్న ఉద్యోగాలలో ఎటువంటి రాతపరీక్ష లేకుండా నియామకాలు చేపట్టాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జే.ఏ.సి కన్వీనర్ దాసరి కొండాజీ, ట్రెజరర్ ఒంపోలు శివాణి, ఏ.పి.వోలు గోవిందరావు,రాజు, జే.ఏ.సి.సభ్యులు దేవకి దేవి, ఉమాశంకర్, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ శేసు,టెక్నికల్ అసిస్టెంట్లు, ఈ.సీలు, కంప్యూటర్ ఆపరేటర్లు,జిల్లాలోని పెందుర్తి, యలమంచిలి, చోడవరం, పాడేరు, అరకు, నర్సీపట్నం, క్లస్టర్లు పరిధిలోనివివిధ మండలాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్స్ పై రెండు వారాల ఉచిత శిక్షణ




విశాఖపట్నం :- కోబోటిక్స్ పై రెండు వారాల ఉచిత శిక్షణ సైన్స్ అండ్ టెక్నాలజీలో నూతన ఆవిష్కరణలకు తోడ్పాటు నందిస్తున్న రోబోటిక్స్ అండ్ స్పేస్ టెక్నాలజీస్ పై జులై 22 నుంచి ఆగష్టు 3 వ తేదీ వరకు విద్యార్థులకు ఉచిత శిక్షణను ఇస్తున్నట్టు రోబోటిక్స్ అకాడమీ, ఇష్ రే (ఖాఎ=ూజు) ప్రతినిధులు శ్రీకాంత్, జేమ్స్ ఆనంద్ మధు బుర్రాలు ప్రకటించారు. శనివారం రామాటాకీస్ దరి రోబోటిక్స్ అకాడెమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని పిలుపు నిచ్చిన మేక్ ఇన్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా భాగస్వామ్యంలో భాగంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు . ఇష్ రే ఆధ్వర్యంలో ఇప్పకే 100 మందికి పైగా శిక్షణను ఇవ్వడం జరిగిందని ఈ సదవకాశాన్ని అందరు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య అవధాని ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులచే రూపొందించిన రోబోలను చూసి వారిని అభినందించారు. వివిధ రోబోలు ప్రదర్శన, ప్రశంసా పత్రాలు బహుకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాంజీ, ఇష్ రే కార్యదర్శి రంగాచార్యులు, నేషనల్ కమిటీ మెంబెర్ మధు, బోర్డు మెంబెర్ రఘుపతి రావు తదితరులు పాల్గొని విద్యార్థులను తల్లిదండ్రులను అభినందించారు. రోబోటిక్స్ స్పేస్ టెక్నాలజీలో శిక్షణ పొందాలనుకునేవారు నేరుగా తమ అకాడెమీకి రావొచ్చని ఫోన్లో వివరాలు పొందాలనుకునే వారు 9494029111 నంబర్ లో సంప్రదించాలని కోరారు.

# జలం జీవనానికి అతిప్రధానం : ప్రిన్సిపాల్ మహాలక్ష్మి



కాకినాడ: బ్యాంక్ ఆఫ్ బరోడా 112వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్థానిక 8 బ్రాంచీల సంయుక్త ఆధ్వర్యంలో వాక్‌ఫర్ వాటర్ పేరిట నిర్వహించిన ర్యాలీని స్థానిక రంగరాయా మెడికల్ కళాశాలవద్ద ప్రిన్సిపల్ డా. ఆర్ మహాలక్ష్మి లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు ఆర్‌ఎమ్‌సి కాలేజీ ప్రాంగణంలో బ్యాంక్‌ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంకుడు గుంతలను సందర్శించి సంతృప్తిని వ్యక్తంచేసారు. బ్యాంక్ ఆఫ్ బరోడా, విజయా బ్యాంక్ మరియు దీనా బ్యాంక్ సిబ్బందిని ఉద్దేశించి ప్రిన్సిపాల్ డా. ఆర్ మహాలక్ష్మి మాట్లాడుతూ నీటి సంరక్షణ అత్యంత అవసరమని దానికోసం ప్రతీ ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. మానవ జీవనం నీటితోనే ముడిపడి ఉందని మానవ శరీరంలోకూడా నీటిశాతం తగ్గిపోతే అనారోగ్యానికి గురిఅవుతామని పలు అంశాలను ప్రస్తావించారు. వాణిద్యబ్యాంకులు ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఎన్నడు వినని అనేక విషయాలను మనం ఇటీవల పరిశీలిస్తున్నామని చెన్నైవంటి మహానగరానికి నీటి కొరత ఏర్పడినప్పుడు ప్రత్యేక రైల్వే ట్యాంకర్లద్వారా నీటిని సరఫరా చేసిన విషయాన్ని ఇటీవల మనం గమనించామని చెప్పారు. నీరు లేకపోతే పశుపక్షాదులతోపాటు మానవులు అనేక ఇబ్బందులకు గురిఅవుతారని చెప్పారు. వచ్చేది వర్షాకాలం కావున ఆ వర్షపునీటిని భద్రపర్చుకోవడానికి ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగపడతాయని కళాశాల ప్రాంగణంలో వైశాల్యాన్నిబట్టి కనీసం 20 ఇంకుడు గుంతలను ఏర్పాటుచేస్తే భూగర్భజలాల పరిరక్షణ చేయడానికి వీలుంటుందన్నారు. ప్రతీ ఇంటిలోను తప్పనిసరిగా ఇంకుడు గుంతను ఏర్పాటుచేయడంద్వారా వారికి అవసరమైన నీటి లభ్యత మోటారుద్వారా సులభంగా ఉంటుందని సూచించారు.

బ్యాంక్‌ఆఫ్ బరోడా సీనియర్ మేనేజర్ ఆకెళ్ళ భాస్కరం మాట్లాడుతూ తమ బ్యాంక్ 112వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఇటీవల తమ బ్యాంక్‌లో కలిసిన విజయ మరియు దీనా బ్యాంకుల సిబ్బంది భాగస్వామ్యంతో ప్రత్యేక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఆర్‌ఎమ్‌సిని ఎంపిక చేసుకోవడంలో ఉన్న అంశాన్ని ప్రస్తావిస్తూ వైద్య విద్యార్థులు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో వర్షపునీటిని భద్రపర్చే ఇంకుడుగుంతలను ఏర్పాటుచేయడాన్ని వారందరు పరిశీలించి వారి వారి ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని జరిపించేందుకు శ్రద్ధ కనబరుస్తారని చెప్పారు. ప్లాస్టిక్ వాడ్డంవల్ల సంభవించే ప్రమాదాలపై నగర ప్రజలను అవగాహన పర్చే ప్రత్యేక ర్యాలీ కార్యక్రమాన్నికూడా బ్యాంక్ అధ్వర్యంలో నిర్వహించామని గుర్తుచేసారు. సామాజిక సేవాకార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఎల్లప్పుడు తమవంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తూ ఉంటారని చెప్పారు. కార్పొరేట్ రెస్పాన్సిబులిటీ కార్యక్రమంలోభాగంగా అనేక కార్యక్రమాలను బ్యాంక్ సిబ్బంది భాగస్వామ్యంతో నిరంతరం చేపడుతున్నామని చెప్పారు. పలు నినాదాల బ్యానర్లతో ఆర్.ఎమ్.సి. నుండి నాగమల్లి తోట జంక్షన్‌వరకు ర్యాలీని నిర్వహించారు. సేవ్ వాటర్ , సేవ్ ఎర్త్, సేవ్ ఎనర్జీ, వాక్ ఫర్ వాటర్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

కార్యక్రమంలో డా. ఆర్‌వి రమణారావు, ఆర్ ఎమ్. సి ఫిజికల్ డైరెక్టర్ స్పర్జన్ రాజు, బ్యాంక్ సీనియర్ అధికారులు చోడాచార్యులు, ఎస్.వి.రావుతోపాటు నగరంలో వున్న 8బ్యాంకు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఫొటో : బ్యాంక్ ఆఫ్ బరోడా వాక్ ఫర్ వాటర్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్.ఎమ్.సి. ప్రిన్సిపాల్ మహాలక్ష్మి, ఇంకుడుగుంతలను పరిశీలిస్తున్న మహాలక్ష్మి మరియు బ్యాంక్ సిబ్బంది.

# సంఘటిత సేవలు సమాజానికి అవసరం : ఆంజనేయమూర్తి

కాకినాడ: సంఘటిత సేవలద్వారా సమాజంలో నివశిస్తున్న అన్నివర్గాల ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతుందని పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సీనియర్ రొటేరియన్ కె.వి.ఎస్. ఆంజనేయమూర్తి అన్నారు. స్థానిక రోటరీ క్లబ్‌లో రోటరీ గోల్డెన్ జూబ్లీ రజతోత్సవ వేడుకలను జ్యోతీ ప్రజ్వలన చేసిఆంజనేయమూర్తి లాంఛనంగా ప్రారంభించారు. తొలి వ్యవస్థాపక కార్యదర్శిఅయిన బళ్ళ సత్యపాల్‌ను ఈ సందర్భంగా గజమాలతో ఘనంగా సత్కరించారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ బాలకృష్ణ మాట్లాడుతూ రోటరీ క్లబ్‌ల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు నిరంతరం సేవలు అందించడం పరమావధిగా సభ్యులు భావిస్తున్నారని అదే క్రమంలో తమ వృత్తిద్వారాకూడా సమాజానికి మేలు చేయాలన్న ఆకాంక్షకూడా వ్యక్తంచేయడం శుభసూచకం అన్నారు. విద్యా వైద్య రంగాలద్వారా కూడా సమాజానికి సేవలు అందించడం వల్ల రోటరీ ఖ్యాతిని మరింతగా సమాజానికి పరిచయంచేస్తున్న సభ్యులందరూ ధన్యులని కొనియాడారు.

పిడిజి కెవిఎస్ ఆంజనేయమూర్తి మాట్లాడుతూ రోటరీ గోల్డెన్ జూబ్లీ 25 సం॥ల జన్మదినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ క్లబ్‌ను తాము స్పాన్సర్ చేసామని తమ కళ్ళఎదుటే సేవా అభివృద్ధి చెందడం విశేషమన్నారు. బ్లడ్ బ్యాంక్ ఓల్డేజ్ హోమ్ రోటరీ హాస్పటల్ వంటి కీలక విభాగాలను ఏర్పాటుచేసి సమాజానికి మంచి సేవలు అందిస్తున్నారని అభినందిచారు.

కాకినాడ పరిశరప్రాంతాలలో క్లబ్ సేవలను విస్తరింప చేయడం గొప్ప విషయమని అన్నారు.

## తిరుపతికి పాదయాత్ర గావెళ్తున్న జగన్ అభిమానికి

# స్వాగతం పలికిన కె కె రాజు



శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా పాలకొండ చెందిన జగన్మోహన్ రెడ్డి అభిమాని కె. ఆనందరావు మరియు వైస్సార్ సీపీ కార్యకర్తలు తన అభిమాన నేత వైస్ జగన్ మోహన్ రెడ్డి గారి ముఖ్యమంత్రి అయితే తిరుపతి వెంకన్న స్వామి దగ్గరకు కాలినడకన వస్తానని గతంలో మొక్కుకున్నారు. ఈ మొక్కు తీర్చుకొనేందుకు పాదయాత్ర గా బయలుదేరిన వీరు శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గ లోకి వచ్చిన సందర్భంగా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు వారి గురించి తెలుసుకొని వారికి స్వాగతం పలికి , వాళ్ళతో పాటు కొంత దూరం నడిచారు.

ఈ కార్యక్రమంలో సారిపిల్లి గోవిందు, బి గోవిందు, వి ఎల్ ట్రావెల్స్ రాజు, తరుణ్, అశోక్, బుజ్జి ,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఫిన్ టెక్ అకాడమిపై ఇండియన్ బ్యాంక్ ఆసక్తి

## గీతంను సందర్శించిన బ్యాంకు అధికారులు



సాగర్‌నగర్ : ప్రముఖ ప్రభుత్వరంగ బ్యాంకు ఇండియన్ బ్యాంక్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో దేశంలోనే తొలిసారిగా ఏర్పాటైన ఫిన్‌టెక్ అకాడమితో కలిసి పనిచేయడానికి ఆసక్తి కనబరిచింది.

ఈ మేరకు ఇండియన్ బ్యాంకు డిజిటల్ బ్యాంకింగ్ విభాగం జనరల్ మేనేజర్ ఎస్.రంగరాజన్ ఆధ్వర్యంలోని బ్యాంకు అధికారుల బృందం శనివారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. కార్యక్రమంలో పాల్గొన్న గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ గీతంలో ఫిన్‌టెక్ అకాడమి ద్వారా బ్యాంకింగ్ రంగానికి అవసరమైన సాంకేతిక నిపుణులను తయారు చేస్తున్నామని తెలిపారు.

దీనిపై స్పందించిన ఇండియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ ఎస్.రంగరాజన్ తమ బ్యాంక్ ఫిన్‌టెక్ కంపెనీలతో కలిసి పనిచేస్తోందని, దేశంలో బ్యాంకులు డిజిటలీకరణ వైపు ప్రధానంగా దృష్టి సాధిస్తున్న నేపద్యంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం తమకు అత్యంత ఆవశ్యకంగా మారిందన్నారు. గీతం ఫిన్‌టెక్ అకాడమి బ్యాంకింగ్ అవసరాలపై దృష్టి సాధించాలని, దీనికి అవసరమైన సహకారం తాము అందిస్తామన్నారు.అనంతరం గీతంలోని సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సోల్యూషన్స్ (కేట్స్) ను బ్యాంకు అధికారులు సందర్శించి డైరక్టర్ గోపాలకృష్ణతో సమావేశం అయ్యారు.

కార్యక్రమంలో గీతం కార్యదర్శి బి.వి.మోహనరావు, సంయుక్త కార్యదర్శి ఎమ్.భరద్వాజ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, గీతం చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎన్.వి.ఎన్. రామ్‌సాయి, గీతం ఫిన్‌టెక్ అయాడమి కో-ఆర్డినేటర్ లెబిన్ జాన్సన్, ఇండియన్ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



# త్రివిధ దళాల గౌరవ వందనంతో గవర్నర్‌కు స్వాగతం..!

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం..

## రాష్ట్ర కలంకారీ డిజైన్లతో రాజ్‌భవన్ సుందరీకరణ: ఎంకె మీనా

## ప్రోటోకాల్ ఏర్పాట్లు అత్యంత కీలకం: ఆర్‌పి సిసోడియా

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాజ్‌భవన్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేస్తున్నామని రాష్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం తెలిపారు. రాష్ట్ర ప్రధమ పౌరునికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయన్నారు. రాజ్ భవన్‌లో జరుగుతున్న పనులను సిఎస్ శనివారం పరిశీలించారు.రాష్ట్ర డిజిపి గౌతంగ్ సవాంగ్, జిఎడి కార్యదర్శి ఆర్‌పి సిసోడియా, నగర పోలీస్ కమీషనర్ ద్వారకా తిరుమలరావు, గవర్నర్ వారి కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, విజయవాడ మున్సిపల్ కమీషనర్ ప్రసన్న వెంకటేష్ ప్రోటోకాల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమర్, విజయవాడ సబ్ కలెక్టర్ మిషా సింగ్ తదితరులతో కలిసి ఎల్‌వి సుబ్రమణ్యం రాజ్ భవన్ ఏర్పాట్లను పరిశీలించి, రాష్ట్ర యంత్రాంగానికి పలు ఆదేశాలు జారీ చేసారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23వ,తేదిన ఎపికి గవర్నర్ వస్తారని, తొలుత తిరుమల శ్రీ వారి దర్శనం చేసుకొని నేరుగా గన్నవరం విమానాశ్రయంకు చేరుకుంటారన్నారు. విమానాశ్రయం లోనే ఆయనకు ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, అధికారి యంత్రాంగం స్వాగతం పలుకుతారన్నారు. తొలిసారి గవర్నర్ హొదాలో ఆంధ్రప్రదేశ్‌కు చేరుకుంటున్న విశ్వభూషన్ హరిచందన్‌కు రాజలాంఛనాలతో స్వాగతం పలుకుతారని, ఈ క్రమంలో త్రివిధ దళాల గౌరవ వందనం స్వీకరిస్తారని తెలిపారు. విమానాశ్రయం నుండి నేరుగా అమ్మవారి దర్శనానికి వెళతారని, కార్యక్రమాల అనంతరం రాజ్‌భవన్ చేరకుని రాత్రికి అక్కడే బసచేస్తారని సిఎస్ పేర్కొన్నారు. అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, స్వయంగా డిజిపి సెక్యురిటీ గురించిన అన్ని చర్యలు తీసుకుంటున్నారని, అవసరమైన సిబ్బందిని ఇప్పటికే సిద్ధం చేసామన్నారు. 24వ తేది ఉదయం 11:30 గంటలకు గవర్నర్ ప్రమాణ స్వీకారం చేస్తారని, అనంతరం ప్రముఖులకు తేనీటి విందు ఉంటుందని తెలిపారు. గవర్నర్ బంగళాలో ఉన్న స్థలాభావం దృష్టా కేవలం సిఎం, చీఫ్ జస్టిస్ ప్రయాణించే వాహనాన్ని మాత్రమే లోపలికి అనుమతిస్తారని, మంత్రులతో సహ అందరూ విఐపిలను గేటు వద్ద నుండి బ్యాటరీ కారులో లోపలికి తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన అధికారులు విజయవాడ చేరుకున్నారని, వారికి గవర్నర్ కార్యదర్శి మీనా బాధ్యతలు అప్ప గిస్తారని ఎల్‌వి సుబ్రమణ్యం పేర్కొన్నారు. అనంతరం ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ అవాంతరాలు ఉన్నప్పటికీ వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో సకాలంలో పనులు చక్కబరచాలన్న ప్రయత్నంలో ఉన్నామన్నారు. రాజ్‌భవన్‌కు సంబంధించిన అధికారిక వెబ్‌సైట్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచనల మేరకు పని చేస్తున్నామని, గవర్నర్ వ్యక్తిగత సిబ్బంది, ఇతర అవసరాలకు వసతి కల్పించవలసి ఉందని, దశలవారిగా ఆ ఏర్పాట్లను పూర్తి చేస్తామని మీనా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాముఖ్యత కలిగిన కలంకారి డిజైన్లను రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేయాలని లేపాక్షిని అదేశించామన్నారు. డిజిపి సూచనల మేరకు రాజ్ భవన్ నలు దిశలా ప్రత్యేకంగా సెక్యురిటీ పోస్టులు ఏర్పాటు చేసి లైటింగ్ పెంచుతామని, తదనుగుణంగా ఆర్అండ్‌బికి ఆదేశాలు జారీ చేసామని గవర్నర్ కార్యదర్శి మీనా తెలిపారు. ప్రోటోకాల్ ఏర్పాట్ల విషయంలో జాగురూకతతో వ్యవహరించాలని సిసోడియా అన్నారు. లోటుపాట్లకు ఆస్కారం లేకుండా సమన్వయంతో వ్యవహరించాలన్నారు.

# సింధు గర్జన!

## ఇండోనేషియా ఫైనల్ చేరిన తెలుగు తేజం



జకర్తా: తెలుగు తేజం, భారత అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఇండోనేషియా ఓపెన్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ సెమీస్‌లో ఆమె 21-19, 21-10తో చైనా అమ్మాయి చెన్ యూఫీపై వరుస గేముల్లో ఘన విజయం సాధించింది. భారత్‌కు కనీసం రజతం ఖాయం చేసింది. క్వార్టర్స్‌లో సింధూ తన చిరకాల ప్రత్యర్థి నొజొమి ఒకుహరను చిత్తుగా ఓడించిన సంగతి తెలిసిందే. తొలిగేమ్‌లో తడబడ్డ సింధు రెండో గేమ్‌లో తన సహజ ఆటతీరును బయటకు తీసుకొచ్చింది. 10-10తో స్కోరు సమం చేసి వరుసగా 11 పాయింట్లు సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఇంతలా ఈ తెలుగుతేజం చెలరేగడం ఏడాది కాలంలో ఇదే తొలిసారి. సెమీస్‌లో తొలి గేమ్ గెలిచేందుకు సింధు కష్టపడాల్సి వచ్చింది. చెన్‌యూఫీ రెండు సార్లు వరుసగా నాలుగు పాయింట్లతో ఆధిక్యం కనబరిచింది. చెమటోడ్చిన సింధు పుంజుకొని 4-4, 8-8తో ఆమెను అందుకుంది. ఆ తర్వాత ఇద్దరూ నువ్వానేనా అన్నట్టు పోరాడారు. చెరో పాయింటు గెలుస్తూ ఆటను రసవత్తరంగా మార్చేశారు. ఐతే చెన్ దూకుడు పెంచి 18-14తో విజయం దిశగా పయనించింది. ఈ క్రమంలో గేరు మార్చిన సింధు వరుసగా నాలుగు పాయింట్లు సాధించి 18-18తో స్కోరు సమం చేసింది. ఇద్దరికీ చెరో పాయింట్ రావడంతో స్కోరు 19-19గా మారింది. తెలివిగా ఆడిన సింధు సుదీర్ఘ ర్యాలీలతో వరుసగా రెండు పాయింట్లు ఒడిసిపట్టింది. 21-19తో గేమ్ గెలిచింది. రెండో గేమ్‌లో ఇక సింధుకు ఎదురే లేకుండా పోయింది. ఆమె విజృంభణను చెన్ తట్టుకోలేకపోయింది. ముందు చెన్ 4 పాయింట్లతో పై చేయి సాధించింది. దాంతో దూకుడు పెంచిన సింధూ ఆ తర్వాత 10-10తో స్కోరు సమం చేసి భీకరంగా ఆడింది.

వరుసగా 11 పాయింట్లు సాధించి గేమ్‌తో పాటు మ్యాచ్ గెలిచింది. సింధు ఈ స్థాయిలో దూకుడు కనబరచడం ఏడాది కాలంలో ఇదే తొలిసారి. ఫైనల్లో ఆమె కఠిన ప్రత్యర్థి అకానె యమగూచి (జపాన్)తో తలపడనుంది. ఆమెపై సింధుకు మెరుగైన రికార్డు ఉంది.

# ఆచార్య ప్రసాద రెడ్డికి అభినందనల వెల్లువ

## శుభాకంక్షలు తెలిపిన ప్రముఖులు







విశాఖపట్నం: కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ఆచార్యులు పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా అదనపు బాధ్యతలను చేపట్టిన నేపధ్యంలో ఆయనకు పెద్దసంఖ్యలో అభినందనలు వెల్లువెత్తాయి. శనివారం ఉదయం అరకు శాసన సభ్యులు చెట్టి ఫల్గుణ, పాడేరు శాసన సభ్యురాలు కె.భాగ్యలక్ష్మి, మాజీ శాసన సభ్యులు కుంభా రవిబాబు, ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్ వర్సిటీకి విచ్చేసి ఆచార్య ప్రసాద రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు బెహరా భాస్కర రావు, మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీనివాస రావు, కోస్టల్ సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ పి.వెంకట రామి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్.ఏ రహమాన్, చైతన్య స్రవంతి అద్యక్షురాలు శిరీన్ రెహమాన్‌లు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఐఐపిఇ సంచాలకులు ఆచార్య వి.ఎస్.ఆర్.కె ప్రసాద్, ఏయూ విశ్రాంత ఆచార్యులు, గీతం వర్సిటీ పూర్వ వీసీ ఆచార్య గంగాధర రావు, టెక్ మహేంద్ర అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ రవిచంద్ర కొల్లూరు తదితరులు పెద్దసంఖ్యలో అధికారులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు, నగరవాసులు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com